


తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర
# విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




సంపుటి - 04 సంచిక - 334 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ బుధవారం 23 అక్టోబర్ 2024 హైదరాబాద్ పేజీలు : 8 వెల రూ. 6/-

## డ్రోన్ టెక్నాలజీ..
# భవిష్యత్తులో గేమ్ ఛేంజర్





- నాటు ఐటి..నేడు డ్రోన్‌తో భవిష్యత్ కార్యక్రమాలు
- అభివృద్ధిలో దీని పాత్ర అత్యంత ప్రాధాన్యం
- డ్రోన్లతో శాంతిభద్రతలను కూడా కాపాడవచ్చు
- డ్రోన్లతో రౌడీషీటర్ల కదలికలపై నిఘా
- అమరావతి డ్రోన్ సమ్మిట్‌లో సీఎం చంద్రబాబు

2 లో..

**అమరావతి అక్షరవిజేత,**
డ్రోన్ టెక్నాలజీ.. భవిష్యత్తులో గేమ్ ఛేంజర్ కానుందని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ఇప్పుడు నిజమైన సంపద డేటా. భవిష్యత్తులో దేశానికైనా, కంపెనీకైనా అదే కీలకం. డేటాకు ఏఐను అనుసంధానిస్తే అద్భుతాలు సృష్టించవచ్చని అన్నారు. ఇటీవల విజయవాడ వరదల్లో డ్రోన్లు వినియోగించి ఆహారం, తాగునీరు అందించామని చెప్పారు. మంగళగిరిలోని సీకే కన్వెన్షన్‌లో నిర్వహించిన 'అమరావతి డ్రోన్ సమ్మిట్' ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. ఐటీ, నాలెడ్జ్ ఎకానమీలో భారతీయులు చాలా సమర్థులని సీఎం కొనియాడారు. కొన్ని దేశాలు యుద్ధాల్లో డ్రోన్లు వాడుతున్నాయి. మేం మాత్రం అభివృద్ధికి ఉపయోగిస్తాం. శాంతిభద్రతల పరిరక్షణకు వినియోగిస్తాం. పోలీసుశాఖలో విస్తృతంగా ఉపయోగించేందుకు కృషి చేస్తాం. డ్రోన్లతో రౌడీషీటర్ల కదలికలపై నిఘా ఉంచి వారికి చెక్ పెడతాంఅని చంద్రబాబు

### స్థానిక నివాసాల మధ్య
## మందుబాబులు హల్ చల్...

- నిత్యం ఇటుగా రాకపోకలు సాగించే మహిళలు, పాఠశాలలో కళాశాలలకు వెళ్లే విద్యార్థినిలలో భయం దోళనలు
- వెంటనేమద్యం బెల్ట్ షాప్ను తొలగించాలి

2 లో..



## కార్తీక మాసంలో ఏర్పాట్లుపై జిల్లా అధికారులతోఎమ్మెల్యే నాయకర్ సమావేశం



2 లో..

**అక్షరవిజేత,నరసాపురం :**
పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్రానున్న కార్తీక మాసం దృష్ట్యా, ప్రభుత్వం తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు ఏర్పాట్లపై సోమ వారం ఉదయం నియోజకవర్గ రెవిన్యూ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో

## స్థానిక నివాసాల మధ్య మందుబాబులు హల్ చల్...

**అక్షరవిజేత,ఉండ్రాజవరం:**

ఉండ్రాజవరం మండలం పాలంగి గ్రామంలో సావరం వెళ్లే రహదారిలో కనకదుర్గమ్మ ఆలయానికి, మరో పక్క సచివాలయానికి అతి చేరువా లో ఇళ్ల మధ్య మద్యం బెల్ట్ షాప్ వెలిసింది. స్థానిక నివాసాల మధ్య మందుబా బులు హల్ చల్ చేయడంతో స్థానికులు బెంబేలెత్తి పోతున్నారు. నిత్యం ఇటుగా రాకపోకలు సాగించే మహిళలు, పాఠశాలలో కళాశాలలకు వెళ్లే విద్యార్థినిల, స్థానికంగా నివసించే గృహిణీలు రక్షణ ప్రశ్నార్థకంగా మారింది. ఏదైనా జరగరాని జరిగితే దానికి బాధ్యులు ఎవరని ప్రశ్నిస్తున్నారు. గత రెండు రోజులుగా ఇక్కడ నిర్వహిస్తున్న అధికారులకు తెలియకపోవడం పలు విమర్శలకు దారితీస్తుంది అధికారులు స్పందించి తక్షణ బెల్ట్ షాపును తొలగించి నిర్వహకులపై కఠిన చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## కార్తీక మాసంలో ఏర్పాట్లుపై జిల్లా అధికారులతోఎమ్మెల్యే నాయకర్ సమావేశం...

ఆయన మాట్లాడుతూ, రానున్న కార్తీక మాసం సందర్భంగా పేరుపాలెం, కె. పి. పాలెం మొళ్ళపర్రు, పి.ఎం. లంక గ్రామాలలో సముద్రం వద్దకు సందర్శకులు అధిక సంఖ్యలో వస్తారని కావున, సందర్శ కులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ముఖ్యంగా మహి ళలు కొరకు బట్టలు మార్చు కునే గదులు, బాత్రూములు తదితర ఏర్పాట్లు చేయాలని, అలాగే సముద్రంలో ప్రమా దాలను నివారించ డానికి, ఈతకు వెళ్లే వారికి తగు సూచనలు చేసే బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. బీచ్ లలో దొంగతనాలు మరియు ట్రాఫిక్ సమస్యలు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. అలాగే ఇప్పటి వరకు పెండింగ్ లో ఉన్న పలు సమస్యలను ప్రస్తావించి, వాటి పరిష్కారంనకు కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో నర్సాపురం, మొగల్తూరు మండలాల ఎం. పి.డి.ఓ.లు బి.వి. ఎస్.రామకృష్ణ రాజు, త్రిసులపాణి, తహసీల్దార్ లు టి.రాజ రాజేశ్వరి, రాజ కిషోర్, డిప్యూటీ తహసీల్దార్లు ఎం.వి.ప్రసాద్, సుగుణ సంధ్య, తదితరులు పాల్గొన్నారు.

## కడప కలెక్టర్ శివశంక్‌కి సుప్రీంకోర్టులో చుక్కెదురు

### - కేడర్ విభజనలో అన్యాయం జరిగిందన్న పిటిషన్ డిస్మిస్

**న్యూఢిల్లీ,అక్షరవిజేత,**

కడప కలెక్టర్ లోతేటి శివశంక్‌కి సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. ఐఏఎస్ క్యాడర్ విభజనలో తనకు అన్యాయం జరిగిందని డీఓపీటీ ఇచ్చిన ఉత్తర్వులను శివశంకర్ సవాలు చేశారు. తనను తెలంగాణకు కేటాయిస్తూ కేంద్రం ఇచ్చిన ఉత్తర్వులను నిలిపివేయాలని సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. క్యాట్, హైకోర్టు తన విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకోకపోవడంతో సుప్రీంకోర్టును కడప కలెక్టర్ శివ శంకర్ ఆశ్రయించారు. శివశంకర్ పిటిషన్‌పై జస్టిస్ హృషికేశ్ రాయ్, జస్టిస్ ఎస్వీఎన్ బట్టి ధర్మాసనం విచారణ జరిపింది. వాదనల అనంతరం శివశంకర్ పిటిషన్‌ను ధర్మాసనం డిస్మిస్ చేసింది. క్యాట్, హైకోర్టు ఉత్తర్వుల్లో జోక్యం చేసుకోబోమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. కేడర్ డివిజన్ చేస్తూ డీఓపీటీ ఇచ్చిన ఆదేశాలకు అనుగుణంగా నడుచుకోవాలని సుప్రీంకోర్టు తేల్చిచెప్పింది.కాగా ... తమను ఆంధ్రప్రదేశ్‌లోనే కొనసాగించాలని, ఇక్కడే విధులు నిర్వహిస్తామని ముగ్గురు ఐఏఎస్ అధికారులు సీఎం చంద్రబాబుకు విన్నవించారు. తెలంగాణలో రిపోర్టు చేయాలని కేంద్ర సిబ్బంది, శిక్షణ విభాగం (డీవోపీటీ) ఆదేశాలు జారీచేసిన నేపథ్యంలో ఆరోగ్య శాఖ కమిషనర్ సీహెచ్ హరికిరణ్, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ కె.సృజన, కడప జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ గతంలో ముఖ్యమంత్రిని కలిసి సమస్యను విన్నవించారు. తమ సొంత రాష్ట్రం ఆంధ్రప్రదేశేనని.. పోస్టింగ్ తీసుకునే సమయంలో తాత్కాలిక అడ్రస్ కింద హైదరాబాద్ చిరునామాలు ఇచ్చామని అన్నారు. కేవలం అడ్రస్‌లో మార్పు వల్ల తమను తెలంగాణకు కేటాయించారని తెలిపారు. స్థానికత కింద తమను ఇక్కడే కొనసాగించేలా చూడాలని కోరారు. వారి అభ్యర్థనపై సీఎం సానుకూలంగా స్పందించారు. డీవోపీటీ అధికారులతో మాట్లాడతానని, కేంద్రం దృష్టికి తీసుకెళ్తానని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. ఈ అంశం గురించి తనకు ముందే ఎందుకు చెప్పలేదని చంద్రబాబు కలెక్టర్లను ప్రశ్నించినట్లు తెలిసింది.

# డ్రోన్ టెక్నాలజీ.. భవిష్యత్తులో గేమ్ ఛేంజర్

తెలిపారు. 1995లో తొలిసారి సీఎం అయ్యాక హైదరాబాద్‌లో ఐటీ రంగం అభివృద్ధికి కృషి చేశానని.. ఆరోజుల్లోనే పీపీపీ పద్ధతిలో హైటెక్ సిటీని నిర్మించామన్నారు. అమెరికా వెళ్లి 15 రోజులపాటు అనేక సంస్థల ప్రతినిధులను కలిసినట్లు గుర్తు చేసుకున్నారు. నివాస అనుకూల నగరాల్లో దేశంలోనే బెస్ట్ సిటీ హైదరాబాద్ అని చెప్పారు. విదేశాల్లో ఉన్న మనదేశ ఐటీ నిపుణుల్లో 30 శాతం తెలుగువారే ఉన్నారని చెప్పారు. వ్యవసాయం, మౌలిక వసతుల రంగంలో వాటిది కీలకపాత్ర. నగరాల్లో ట్రాఫిక్ నియంత్రణకు వాడొచ్చు. భవిష్యత్తులో వైద్యరంగంలో పెనుమార్పులు రానున్నాయి. రోగులు ఇంటివద్దే ఉండి చికిత్స తీసుకోవచ్చని అన్నారు. ఎవ్వరయినా ఏపీకి రావాలంటే సరైన సదుపాయాలు లేవన్నారని, దాంతో తాము ఓపెన్ స్కై పాలీసీ తీసుకువచ్చామన్నారు. 5వేల ఎకరాల భూమిని అక్వైర్ చేసి గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టులు నిర్మించామన్నారు. ఆ తరువాత ఒకదాని తరువాత మరోటి ముందుకు తీసుకువెళ్లామని, శంషాబాద్ ఎయిర్ పోర్టు కోసం సివిల్ ఏవియేషన్ మినిస్ట్రీతో 32 సార్లు సమావేశం అయ్యామన్నారు. ఇప్పుడు చెపుతన్నా.. హైదారాబాద్ ఇండియాలో చాలా బెస్ట్ సీటీ అని అన్నారు. ప్రధాని నరేంద్రమోడీ ఇండియా బ్రాండ్ ను ప్రమోట్ చేశారని, డిజిటల్ కరెన్సి విషయంలో రిపోర్టు ఇవ్వాలని ప్రధాని అడిగితే ఇచ్చామని చెప్పారు. ఇప్పడు అత్యధికంగా డిజిటల్ కరెన్సి వాడుతున్న దేశం ఇండియా అని తెలిపారు. భవిష్యత్తులో డేటా ఆస్తిగా మారుతుందని, మీా దగ్గర డేటా ఉంటే ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ వాడి అద్భుతాలు చెయ్యేచ్చునని సీఎం చంద్రబాబు అన్నారు. డ్రోన్ లకు ప్రోగ్రాం ఇచ్చి ఇన్మర్మేషన్ తెప్పించుకోవచ్చునని, వరదల సమమంలో ఆహారాన్ని ఫుడ్ సప్లైకి వాడామని చెప్పారు. లక్షా 50 వేల మందికి డ్రోన్ ద్వారా ఆహారం అందించామన్నారు. సిటీలో ఎంత చెత్త పేరుకుపోయిందో డ్రోన్ లు పంపి తెలుసకున్నామన్నారు. దీంతో ఆ చెత్తను వెంటనే ఎత్తేశామని, రేపు ఇదే డ్రోన్ ఓ గేమ్ చేంజర్ అవుతందని ఆయన పేర్కొన్నారు. దీన్ని వ్యావసాయం, మూళిక సధుపాయాలు విషయంలో వాడడం ద్వారా అద్భుతాలు సాధించొచ్చునని అన్నారు. వాటిని ట్రాఫిక్ వైలేషన్, డ్రంకన్ వైలేషన్‌లు జరగకుండా చూస్తున్నామని, భవిష్యత్తులో తప్పుచేసి వారిని పట్టుకోవడానికి డ్రోన్‌లువాడుతామని చెప్పారు. భవిష్యత్తు ఎలా ఉండబోతోందో మీాకు చెప్పదల్చుకున్నానని.. డ్రోన్ తయారీ దారులకు ఈ సదస్సు ద్వారా ఓ అవకాశం వస్తుందన్నారు. ఇప్పుడు కొన్ని దేశాలు డ్రోన్ లను యుద్దాలకోసం వాడుతున్నారని.. తాను మాత్రం డ్రోన్ ద్వారా డెవలెప్‌మెంట్ చేస్తానని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. డ్రోన్ సాంకేతికత, పరిశోధన, ఉత్పత్తి, శిక్షణ రంగాల్లో రాష్ట్రాన్ని అగ్రగామిగా తీర్చిదిద్దేలా ప్రభుత్వం రెండురోజుల పాటు డ్రోన్ సమ్మిట్ నిర్వహించ నుంది. సమ్మిట్‌లో భాగంగా దేశంలోనే



తొలిసారిగా 5,500 డ్రోన్లతో ప్రత్యేక షో నిర్వహిస్తున్నట్లు వెల్లడించింది. సదస్సులో ప్రభుత్వం ముసాయిదా డ్రోన్ పాలసీని వెల్లడించటంతో పాటు అవగాహనా ఒప్పందాలు చేసుకోనుంది. ఈ జాతీయ సదస్సుకు ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరయ్యారు. నిర్వాహకులు సీఎంకు డ్రోన్లతో స్వాగతం పలికారు. డ్రోన్ సమ్మిట్‌లో సీఎం చంద్రబాబుతోపాటు పౌరవిమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్‌నాయుడు, పలువురు రాష్ట్ర మంత్రులు, వివిధ రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొన్నారు. సాయంత్రం 6 నుంచి 8 గంటల వరకు విజయవాడ కృష్ణానది ఒడ్డున బెర్మ్ పార్కు వద్ద సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, 5 వేల డ్రోన్లతో దేశంలోనే అతిపెద్ద డ్రోన్ షోతో పాటు లేజర్ షో తదితర కార్యక్రమాలు ఉంటాయి. ఈ సదస్సుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన 400 మంది వక్తలు, ప్రతినిధులు పాల్గొంటారు. వెయ్యి మంది వివిధ విద్యాసంస్థల ప్రతినిధులు, విద్యార్థులు, నిపుణులు వస్తారు. డ్రోన్ల తయారీ, వ్యవసాయ లాజిస్టిక్స్, పర్యావరణ పర్యవేక్షణ, విపత్తుల నిర్వహణ, ఆరోగ్యం తదితర రంగాల్లో డ్రోన్ల వినియోగంపై 9 చర్చా సెషన్లు ఉంటాయి. డ్రోన్ల సాంకేతికత వినియోగంపై కీలకమైన నాలుగు ప్రజెంటేషన్లు, ప్రత్యేక ఇంటరాక్టివ్ సెషన్ ఉంటాయి. వేదిక వద్ద దేశవ్యాప్తంగా డ్రోన్ తయారీదారుల ఉత్పత్తులకు సంబంధించిన 40 ప్రదర్శనశాలలు ఏర్పాటు చేశారు. సదస్సులో తొమ్మిది ప్యానల్ డిస్కషన్లు, 50 స్టాళ్లలో డ్రోన్ల ప్రదర్శన, రాష్ట్ర ముసాయిదా డ్రోన్ పాలసీ పత్రం ఆవిష్కరణ తదితర కార్యక్రమాలు ఉంటాయి. డ్రోన్ల రంగంలో రాష్ట్రాల్లో దేశంలోనే మొదటి స్థానానికి చేర్చేందుకు ఈ సదస్సు తొలి అడుగుగా మారుతుందని ప్రభుత్వం భావిస్తోంది. పౌర విమానయాన శాఖ, డీఎఫ్ఐ, సీఐఐ భాగస్వామ్యంతో ఈ సదస్సు నిర్వహిస్తున్నారు. ఈజ్‌ఆఫ్ లివింగ్, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ తమ ప్రభుత్వ విధానమని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ వివరించారు. పెరుగుతున్న డ్రోన్ల వినియోగాన్ని అందిపుచ్చుకునేందుకు సిద్ధంగా ఉన్నామని.. యువ పారిశ్రామిక వేత్తలు ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని కోరారు.

# గత ప్రభుత్వంలో శాంతిభద్రలు విఫలం

### విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

**ఒంఓగలు,అక్షరవిజేత,**

గత వైసీపీ ప్రభుత్వ పాలనపై, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. మంగళవారం మీాడియాతో మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో శాంతి భద్రతలు పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. ఏ ముఖ్యమంత్రి చేయని దుర్మార్గపు పనులు గత ఐదేళ్లలో జగన్ చేశారని విమర్శించారు. అందుకే ప్రజలు వైసీపీని 11 సీట్లకి పరిమితం చేశారని అన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం వచ్చిన తరువాత శాంతి భద్రతలు పటిష్టం చేస్తున్నామని వెల్లడించారు. వైసీపీ నాయకులు దుర్మార్గపు పనులు చేసి తమపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ముంబాయి హీరోయిన్‌ను తీసుకువచ్చి పోలీసులతో వేధించారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇంకా కొంతమంది నుంచి ఆ వాసన పోలేదన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాష్ట్రంలో అన్ని రంగాల నుంచి పెట్టుబడులను ఆహ్వానిస్తున్నామని.. 20 ఏళ్ళ క్రితమే ముందు చూపుతో ముఖ్యమంత్రి చంద్రబాబు టెక్నాలజీని అభివృద్ధి చేశారన్నారు. విద్యుత్ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చేందుకు చంద్రబాబు పని చేస్తున్నాం ✓న్నారు. వైసీపీ చేసే కుట్రల్ని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. ÷ఖపీఏలను రద్దు చేసి గత ప్రభుత్వంలో బయట నుంచి విద్యుత్ కొనుగోలు చేశారని.. విద్యుత్ సంస్థలు వైసీపీ ప్రభుత్వంపై కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేశాయని తెలిపారు. ఆ భారమే ఇప్పుడు ప్రజలు మోస్తున్నారన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో ఒక్కరూపాయి కూడా విద్యుత్ ఛార్జీలు పెంచలేదని గుర్తుచేశారు. గత ప్రభుత్వంలో జగన్ చేసిన అరాచకా ల వలన రాష్ట్రంలో అన్ని వ్యవస్థలు సర్వనాశనం అయ్యాయన్నారు. జగన్ ప్రభుత్వంలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పూర్తిగా దెబ్బతిందన్నారు. చంద్రబాబు సీఎం అయిన మొదటి రోజు నుంచే రాష్టాన్ని గాడిలో పెట్టేందుకు పని చేస్తున్నారని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు.

## ద్వాక్రా సంఘాల రిసోర్స్ పర్సన్ లతో సమీక్ష సమావేశం నిర్వహించిన మున్సిపల్ చైర్మన్ రఫాని

### మాజీమంత్రి ప్రత్తిపాటి ఆధ్వర్యంలో పట్టబద్రుల ఓటర్ నమోదు పై స్పెషల్ డ్రైవ్ :మున్సిపల్ చైర్మన్





**అక్షర విజేత చిలకలూరిపేట**

చిలకలూరిపేట స్థానిక పురపాలక సంఘం కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశ మందిరంలో పట్టణంలోని ద్వాక్రా సంఘాల రిసోర్స్ పర్సన్ లతో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫానీ సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన మాజీమంత్రి వర్యులు స్థానిక శాసన సభ్యులు పత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు ద్వాక్రా సంఘాల రిసోర్స్ పర్సన్ లు ప్రభుత్వ లక్షలకు అనుగుణంగా విధులు నిర్వర్తించాలని అన్నారు, గతంలో ద్వాక్రా రుణాల మంజూరు పై రిసోర్స్ పర్సన్ ల పై వచ్చిన ఆరోపణలపై మాజీ మంత్రి వర్యులు ఆగ్రహం వ్యక్తం చేసిన మాట మీకు విదితమే,అటువంటి ఆరోపణలు రాకుండా ద్వాక్రా సంఘాల రిసోర్స్ పర్సన్ లు తమ విధులను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు.అదేవిధంగా పట్ట బద్రుల ఎన్నికలు వస్తున్నాయి కాబట్టి 2021 నాటికి డిగ్రీ పూర్తి అయిన వారు ఎవరైనా వారి ఓటు నమోదు చేసుకునే విధంగా రిసోర్స్ పర్సన్ ల పరిధిలోని ద్వాక్రా గ్రూపుల ఉన్న విద్యావంతులకు తమ ఓటు నమోదు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు.పట్టణంలో మాజీమంత్రి ప్రత్తిపాటి ఆధ్వర్యంలో పట్టబద్రుల ఓటర్ నమోదు పై స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం చేపట్టనున్నట్లు మున్సిపల్ చైర్మన్ షేక్ రఫానీ తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ కంచర్ల కరుణ ,మెప్మా సి ఓ లు మద్దూరి మల్లికార్జున రావు, శ్రీనివాసరావు, వనజ ,భూలక్ష్మి ,అషాలత తదితరులు పాల్గొన్నారు

## ప్రపంచ తెలుగు సాహితీ కళా జాతరలో తండ్రి కూతుళ్లకు సత్కారం

**22-అక్టోబర్-2024 అక్షర విజేత అయినవిల్లి**

డా.బిర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలం నుండి పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో జరిగిన అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ శ్రీ శ్రీ కళా వేదిక ఆధ్వర్యంలో బుద్దాల కన్వెన్షన్ హాల్లో 24 గంటల 24 నిముషాలు 24 సెకండ్ల పాటు నిరంతరాయంగా జరిగిన కార్యక్రమంలో అయినవిల్లి మండలం మాగం గ్రామానికి చెందిన వీధి దుర్గారావును వీధి సాహిత్యను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు.అమేజింగ్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ , ఇంటర్నేషనల్ మార్వెల్ బుక్ ఆఫ్ రికార్డ్స్, తెలుగు అసోసియేషన్ నేషనల్ అకాడమీ (టి ఎన్ ఏ )బుక్ ఆఫ్ రికార్డ్స్, కల్చరల్ టాలెంట్స్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లలో వీధి దుర్గారావు కవితాగానం విభాగం లో , వీధి సాహిత్య పాటల విభాగం లో ఇరువురి పేర్లు నమోదు అయ్యాయి. దుర్గారావు చింతనలంక జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్నారు. సాహిత్య సిరిపల్లి సిద్ధార్థ పబ్లిక్ స్కూల్ లో 5వ తరగతి చదువుచున్నది. ఇంకా ఈ కార్యక్రమం లో అనేకమంది కవులు కవయిత్రులు కళాకారులు పాల్గొని తమ కళా నైపుణ్యాన్ని ప్రదర్శించారు.ఇంకా ప్రపంచ కవిసమ్మేళనం, సాహితీ సదస్సులు, రంగస్థల కళా ప్రదర్శనలు,పుస్తకావిష్కరణలు తదితర సాంస్కృతిక కార్యక్రమాలు 24గంటల24నిముషాల 24సెకండ్ల పాటు శ్రీశ్రీ కళావేదిక నిర్వహించింది. ఈ



కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ తెలంగాణతో పాటు ఒడిస్సా మరియు కర్ణాటక రాష్ట్రాల నుండి ఎంతో మంది కవులు రచయితలు గాయకులు కళాకారులు హాజరు అయ్యారు.

## జాబ్ మేళా పోస్టర్లు విడుదల చేసిన...

### రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు... 50 కంపెనీలతో నిరుద్యోగులకు శుభవార్త...

**అక్షర విజేత**

రాయదుర్గం : పట్టణంలోని బి ఎస్ పి పార్టీ కార్యాలయంలో జాబ్ మేళా పోస్టర్లు విడుదల చేశారు. రుద్యోగులకు ఉద్యోగాలు కల్పించేందుకు మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు పేర్కొన్నారు. రాయదుర్గం నియోజకవర్గం లోని బిఎస్పీ పార్టీ కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. రాయదుర్గం నియోజకవర్గంలో అత్యధికంగా నిరుద్యోగులు ఉన్నారని నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలన్న ధ్యేయంతోనే 10వ తరగతి నుంచి పై స్థాయి విద్యార్హత కలిగిన విద్యార్థులకు ఉద్యోగాలు కల్పిస్తున్నామన్నారు. నిరుద్యోగులు ఉద్యోగాలు లేక వెట్టి చాకిరి చేస్తూ సతమతమవుతున్నారన్నారు.దాదాపు 40 కి పైగా కంపెనీలు రాయదుర్గంలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని యువతీ ,యువకులకు ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. ఉద్యోగుల కొరకు చాలా కంపెనీలు రాయదుర్గానికి రావడం గర్వకారణం అన్నారు. రాజకీయానికి ప్రమేయం లేకుండా ప్రతి ఒక్క నిరుద్యోగికి ఉద్యోగం కల్పిస్తామన్నారు.బిఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో ఆరు నెలలకు ఒకసారి మెగా



జాబ్ మేళా నిర్వహిస్తామన్నారు. రాయదుర్గం నియోజవర్గంలో నిరుద్యోగ నిర్మూలనే ధ్యేయంగా పనిచేస్తామని నాగరాజు తెలిపారు.

## పాలకుడు ఎలా ఉండాలో చంద్రబాబును చూసి నేర్చుకోవాలి: ప్రత్తిపాటి

### కట్టుబడివారిపాలెం, గంగన్నపాలెంలో అభివృద్ధి పనులకు ప్రత్తిపాటి శంకుస్థాపన

**అక్షర విజేత కట్టుబడి వారి పాలెం, గంగన్న పాలెం**

పాలకుడు ఎలా ఉండాలో, సంక్షోభంలో కూడా సంక్షేమం, అభివృద్ధి మేళవింపుగా పరిపాలన ఎలా సాగించాలో జగన్ ఇప్పుడైనా ముఖ్యమంత్రి చంద్రబాబును చూసిన నేర్చుకోవాలన్నారు మాజీమంత్రి, చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. ఎన్ని అడ్డంకులున్నా ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వం గురించి కారుకూతలు మానేయాలని హితవు పలికారు. నిద్రలేచినప్పుడల్లా ప్రభుత్వంపై విమర్శలు చేయడం, తర్వాత బెంగళూరుకు పోయి విశ్రాంతి తీసుకోవడం కాకుండా రాష్ట్రంలో జరుగ్నుతున్న సంక్షేమం, అభి వృద్ధిని రెండు కళ్లతో ఒకసారి గమనించాలన్నారాయన. చిలకలూరిపేట గ్రామీణ మండలం కట్టుబడివారిపాలెం, గంగన్నపాలెంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు శంకుస్థాపన చేశారు. రూ.21 లక్షలతో సీసీ రహదారులు, డ్రైన్ల నిర్మాణ పనులకు భూమిపూజ చేసి శిలాఫలకాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మట్లాడిన ఆయన రానున్న సంక్రాంతి నాటికి పల్లెలన్నీ కొత్త రోడ్లతో, పక్కా డ్రైన్లతో కొత్త కళతో దర్శనమిస్తాయన్నారు. 2014-19 మధ్య గ్రామాల్లో చేపట్టిన సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణం తర్వాత మళ్లీ ఇదే పనులు చేయడమంటే, జగన్ అయిదేళ్ల పాలన ఎంత అధ్వాన్నంగా సాగిందో అర్థం చేసుకోవచ్చన్నారు. తను చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పుకోలేక, కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని జీర్ణించుకో లేకనే వైకాపా అధినేత కూటమి ప్రభుత్వంపై, అధికార ప్రజాప్రతినిధులపై బురద గుమ్మరించడం పనిగా పెట్టుకున్నారని, ఇకనైనా తీరు మార్చుకోవాలన్నారు.



## ఎన్నికల్లో ఎన్డీఏ ప్రభుత్వం విద్యార్థులకు... ఇచ్చిన హామీలు అమలు చేయాలి...

**నవంబర్ 27 నుంచి 30 వరకు విజయనగరంలో జరిగే...**

**49వరాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి...**

**ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా కోశాధికారి అంజినేయులు మాట్లాడుతూ...**



**అక్షర విజేత రాయదుర్గం**

:అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ ఏఐఎస్ఎఫ్ 49 వ రాష్ట్ర మహాసభలు విజయనగరంలో నవంబర్ 27 నుంచి 30వ తేదీ వరకు జరుగుతున్న తరుణంలో మంగళవారం కనేకల్ మండల కేంద్రంలో ఏఐఎస్ఎఫ్ 49వ రాష్ట్ర మహాసభల కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి ఆంజనేయులు మాట్లాడుతూ భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని, బ్రిటిష్ పాలకులను ఈ దేశం నుంచి తరిమి కొట్టాలని లక్ష్యంతో, స్వాతంత్ర సంగ్రామ పోరాటంలో పాల్గొన్న ఏకైక విద్యార్థి సంఘం అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ ఏఐఎస్ఎఫ్ 49వ రాష్ట్ర మహాసభలకు విజయనగరం వేదిక కానుందని తెలిపారు. విద్య ప్రైవేటీకరణ కార్పొరేటీకరణ కాషాయకరణకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి లోకం ఉద్యమాలకు శ్రీకారం చుట్టాలని పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ విద్యారంగ సమస్యలు పరిష్కారానికి శ్రీకారం చుట్టాలని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం విద్యను పూర్తిగా కాషాయీకరణ చేసే పద్ధతులలో జాతీయ నూతన విద్యా విధానం వల్ల ఇప్పటికే రాష్ట్రంలో చాలా విద్యాసంస్థలు మూతబడడం కూడా జరిగిందని తక్షణమే జాతీయ నూతన విద్యా విధానం రద్దు చేయాలన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం ఎన్నికలలో విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు.యువగలం పాదయాత్రలో ప్రస్తుత విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఇచ్చినటువంటి హామీను ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం ఏర్పాటు చేయడం వల్ల చాలామంది విద్యార్థులు లబ్ధి చేకూరుతుందని పేర్కొన్నారు అదేవిధంగా ఉన్నత చదువులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77ను రద్దు చేయాలన్నారు.వైద్య విద్యను పేదలకు దూరం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వైద్య విద్యను ప్రైవేటీకరణ చేస్తున్న జీవో నెంబర్ 107. 108 రద్దు చేస్తామని ఇచ్చిన హామీలు అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం మాట నిలబెట్టుకొని జీవో నెంబర్ 107. 108 రద్దు చేయాలని డిమాండ్ చేశారు ..రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ విద్యాసంస్థలలో ఖాళీగా ఉన్న బోధన బోధనేతర పోస్టులు భర్తీ చేయాలన్నారు. ప్రభుత్వ బిసి, ఎస్సీ ఎస్టీ మైనారిటీ హాస్టల్ విద్యార్థుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం గాలికి వదిలేసిందన్నారు. జైలు జీవితాలు అనుభవిస్తున్న ఖైదీలకు రోజుకు నూరు రూపాయలు పైగా రాష్ట్ర ప్రభుత్వం కేటాయిస్తుంది కానీ నేటి విద్యార్థులే రేపటి దేశ భవిష్యత్తును తీర్చేదిద్దే హాస్టల్ విద్యార్థులకు కేవలం 52 రూపాయలు మాత్రమే కేటాయించడం బాధాకరమన్నారు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలను 2500 కు పెంచాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ హాస్టల్ భవనాలు కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న వాటిని గుర్తించి తక్షణమే సొంత భవనాలు నిర్మించాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వ హాస్టల్లో అద్దె భవనాలలో నిర్వహిస్తూ లక్షల రూపాయలు అద్దెలు కడుతున్నారు కానీ వాటికి సొంత భవనాలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ప్రభుత్వ హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యా రంగంలో ఉన్న సమస్యలపై విజయనగరంలో జరుగుతున్న మహాసభలలో సుదీర్ఘంగా నాలుగు రోజులపాటు చర్చించి భవిష్యత్తు కార్యాచరణకు ఈ మహాసభలు వేదిక కానుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం అధ్యక్షులు కుమార్ ఏఐఎస్ఎఫ్ నాయకులు మనోజ్ వంశీ ప్రదీప్ నాగరాజు యోహన్ రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## మానవత్వం చాటుకొని అనాధ శవానికి అంత్యక్రియ నిర్వహించిన గ్రామస్తులు

**రామసముద్రం అక్టోబర్ 22 అక్షర విజేత.**

అనాధ శవానికి గ్రామస్తులు కలిసి అంత్యక్రియలు జరిపించి మానవత్వం చాటుకున్నారు. మండల కేంద్రం దినసరి మార్కెట్ లోని షెల్టర్ లో గత కొంత కాలం గా ఉన్న ఓ అనాధ వృద్ధునికి అక్కడి తరకారి వ్యాపారస్తులు రోజూ భోజనం పెట్టేవారు.ఈ నేపథ్యంలో సోమవారం రాత్రి ఆ వృద్ధుడు అనారోగ్యంతో మృతి చెందాడు. మండల పంచాయతీ సెక్రటరీ నాయక్ ,గ్రామస్తులు అందరూ కలిసి అనాధ మృతునికి అంత్యక్రియలు జరిపించారు.అంత్యక్రియలు జరిపించిన గ్రామస్తులపై అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.



# ఘనముగా కోటనందూరు గ్రామం లో సాయిబాబా నవరాత్రులు.

# భారీ అన్న సమారాధన....





**అక్షర విజేత కోటనందూరు.**
కాకినాడ జిల్లా, కోట నందూరు మండలం లో కోటనందూరు గ్రామం శివాలయం ఆవరణలో ఉన్న సాయిబాబా ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. గ్రామ పెద్దలు సహకారంతో భారీ అన్న సమారాధన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ 30 సంవత్సరముల క్రితం గ్రామ మాజీ సర్పంచ్, సీనియర్ రాజకీయ నాయకుడు స్వర్గీయ దాడి బాబులు ఆధ్వర్యంలో నిర్మించిన ఈ ఆలయంలో ఆ రోజు నుండి ఈ రోజు వరకు సాయిబాబా కి ధూప దీప నైవేద్యాలు, పూజాది కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తున్నామని, ప్రతి సంవత్సరం సాయిబాబా నవరాత్రులు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈరోజు అన్నదాన కార్యక్రమంలో గ్రామ ప్రజలతో పాటు, వివిధ గ్రామాల ప్రజలు, రాజకీయ ప్రముఖులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పూర్తిస్థాయిలో కమిటీ సభ్యులు పాల్గొని సహకరించారు.

## అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజల ముంగిటకు తీసుకెళ్లి ప్రజా మద్దతు పొందాలి....

## శాసనమండలి సభాపక్ష నేత యనమల రామకృష్ణుడు.

**అక్షర విజేత కోటనందూరు.**
చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ఎన్డీయే కూటమి అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల ముంగిటకు తీసుకెళ్ళి ప్రజా మద్దతు పొందాలని తెలుగు దేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు టిడిపి శ్రేణులకు పిలుపునిచ్చారు. కాకినాడ జిల్లా, తుని మండలం, తేటగుంట క్యాంప్ కార్యాలయంలో తెలుగు దేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు మాట్లాడుతూ రానున్న శాసనమండలి ఎన్నికల్లో కూటమి అభ్యర్థి విజయానికి సమిష్టిగా కృషి చేయాలని కోరారు. తరువాత రానున్న సహకార సంఘాలు, నీటిసంఘాల ఎన్నికల్లో నూరు శాతం ఫలితాలు సాధించాలన్నారు. ఇప్పటి నుండే ప్రణాళికలు సిద్ధం చేసుకోంటేపంచాయితీ, పరిషత్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయం ఏకపక్షం అవుతుందన్నారు. అభివృద్ధి, ఉపాధి తదితర అంశాలను ప్రస్తావించిన యనమల అభివృద్ధి పనులకు నిధులు దండిగా మంజూరు చేస్తానని, పార్టీని నమ్ముకున్న నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. ఇప్పటికే200 మందికి ప్రభుత్వ అనుబంధ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించామని, వికాస సంస్థ ద్వారా జాబ్ మేళా ఏర్పాటు చేసి మరికొంతమందికి ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పారు. సమావేశంలో టీడీపీ నాయకులు యనమల రాజేష్, సుర్ల లోవరాజు, చింతంనీడి అబ్బాయి, మోతుకూరి వెంకటేష్, ఇనుగంటి



సత్యనారాయణ, కూసుమంచి శోభారాణి సత్యనారాయణ, గాడి రాజు బాబు, చొక్కా అప్పారావు, అప్పన రమేష్, అంకంరెడ్డి రమేష్, ,పెంటకోట భాస్కర సత్యనారాయణ , దంతులూరి చిరంజీవి రాజు, కొయ్యా కేశవ్, కొయ్యా సూరిబాబు, మల్ల గణేష్, వెలగా వెంకట కృష్ణారావు, కొయ్యా సూరిబాబు, చిటికెల శ్రీనివాసరావు, దూలం మురళి, బంటుపల్లి అన్వేష్, పోలిశెట్టి రామలింగేశ్వర రావు, పెనుముచ్చు నాగేశ్వర్రావు, పోతల సూరిబాబు , షేక్ నవాబ్ జానీ తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక మాసం సందర్భంగా నాలుగు ఆదివారాలు పంచా రామ క్షేత్రదర్శని

## టూర్ ప్యాకేజీ అందుబాటులో కి తీసుకొచ్చాం....

**జిల్లా ప్రజా రవాణా అధికారి ఎన్ వి ఆర్ వరప్రసాద్...**

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ**

**పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం...**

**అక్షరవిజేత,భీమవరం:**
దసరా పండుగ సందర్భంగా ఆర్టీసీ 48 లక్షల అదనపు ఆదాయాన్ని సంపాదించినట్లు జిల్లా ప్రజా రవాణా అధికారి ఎన్ వి ఆర్ వరప్రసాద్ తెలిపా రు. ఈరోజు జిల్లా ప్రజా రవా ణా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దసరా పండుగ సందర్భంగా హైదరా బాదు నుండి రాష్ట్రానికి వచ్చే ప్రయాణికుల సౌకర్యార్థం రాను పోను 218 బస్సులను నడిపినట్లు ఆయన తెలిపారు. ప్రయాణి కులపై ఎటువంటి అదనపు చార్జీలు మోపకుండా సాధారణ చార్జీలతోనే హైదరా బాదు నుండి జిల్లాకు అలాగే జిల్లా నుండి హైదరాబాదుకు బస్సు లను నడిపి ప్రయా ణికుల అవసరాలను తీర్చడం తో పాటు 48 లక్షల అదనపు ఆదాయాన్ని సమకూర్చు కున్నట్లు ఆయన తెలిపారు. కార్తీక మాసం సందర్భంగా నాలుగు ఆదివారాలు పంచా రామ క్షేత్రదర్శని టూర్ ప్యాకేజీ అందుబాటులోనికి తీసుకువచ్చినట్లు ఆయన అన్నారు. ఆదివారం జిల్లాలోని డిపోల నుండి బయలుదేరి సోమవారం ఒక్కరోజులోనే అమరావతి, భీమవరం, పాలకొల్లు, ద్రాక్షారామం, సామర్లకోట దర్శించుకుని వచ్చే విధంగా ప్యాకేజీని అందుబాటులోనికి తీసుకుని వచ్చినట్లు తెలిపారు. టూర్ ప్యాకేజీలో టికెట్ రేట్ల వివర ములు పల్లె వెలుగు 720 ఎక్స్ప్రెస్ 900 అల్ట్రా డీలక్స్ 1100 సూపర్ లగ్జరీ 1200 లుగా నిర్ణయించినట్లు తెలిపా రు. శబరిమలై, శ్రీశైలం యాత్ర లు చేయు భక్తులకు అద్దె ప్రాతిపదికన అల్ట్రా డీలక్స్, సూపర్ లగ్జరీ బస్సులను ఇవ్వనున్నట్లు ఆయన అన్నారు, ఏ గ్రామం నుంచి అయినా 30 లేదా 40 మంది భక్తులు / ప్రయాణికులు ఉన్న యెడల వారి గ్రామం నుండి బస్సులను ఏర్పాటు చేయ బడును. అలాగే పట్టణంలో భీమవరంలో ఉన్న పాత బస్టాండ్ కి కొన్ని సర్వీస్లను ప్రయాణికుల సౌకర్యార్థం నడుపుతున్నట్లు ఆయన అన్నారు. నరసాపురం నుండి రాయచూర్ కు నూతన సర్వీసును ప్రారంభించుటకు అనుమతి లభించిందని నవంబర్ మొదటి వారంలో ఆ సర్వీసును ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్ర మంలో జిల్లా పర్సనల్ ఆఫీసర్ ఎల్ గీతావాణి, భీమవరం డిపో మేనేజర్ పి ఎన్ వి ఎం సత్యనారాయణ మూర్తి, నరసాపురం డిపో మేనేజర్ ఎస్ సుబ్బన్న రెడ్డి, తణుకు డిపో మేనేజర్ ఎస్ గిరిధర్ కుమార్, తాడేపల్లిగూడెం అసిస్టెంట్ మేనేజర్ (టి) ఎ డి ఎల్ సుధారాణి, జిల్లా అకౌంట్స్ ఆఫీసర్ ఎస్వీ రావు, షెడ్యూల్ సెల్ ఇంచార్జ్ ఆర్ బాలసు బ్రమణ్యం, పి ఆర్ ఓ రావి రవి కుమార్ పాల్గొన్నారు.





# నో రూల్స్...ఓన్లీ సేల్స్..!

## మెడికల్ షాపు వైద్యం... ఎంతవరకు నయం..?

**డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మెడిసిన్ అమ్మకాలు**
**మెడికల్ దుకాణాలలో కానరాని ఫార్మసిస్టులు..?**
**కొరవడిన ఔషధ నియంత్రణ అధికారుల పర్యవేక్షణ...?**



**అక్షర విజేత,ప్యాపిలి:**
మీకు కడుపునొప్పి వస్తోందా... తల తిరిగి పోతుందా... నిద్రపట్టడం లేదా.. మందులు తెచ్చుకునేదెలా అని ఆందోళన చెందుతున్నారా..? అందుకు మీరేం హైరానా పడాల్సిన పనిలేదు మీకు ఏ మందులు కావాలంటే అ మందులు ఇట్టే మెడికల్ దుకాణంలో దొరుకుతాయి. డాక్టర్ రిసిప్ట్, లేకపోయినా సరే మీకు అవసరమైన మందులను ఇచ్చేస్తున్నారు. పైగా మీకున్న సమస్యను మెడికల్ దుకాణం సిబ్బందికి చెబితే చాలు ఏ మందులు వేసుకోవాలో రోజుకు ఎన్ని వేసుకోవాలో కూడా వారే చెప్పేస్తారు. మండల వ్యాప్తంగా కొన్ని మెడికల్ దుకాణాలలో యథేచ్ఛగా ఈ తంతు సాగుతోంది. ఔషధ నియంత్రణ అధికారులు తనిఖీలు నిర్వహించడం కేసులు నమోదు చేయడం ఆపై చేతులు దులుపుకొని పోవడం పరిపాటయింది. ఈ నేపథ్యంలో మెడికల్ షాపు వైద్యం ఎంత వరకు నయమో ఓసారి గమనిద్దాం... నిజానికి ఏ మందులకైనా డాక్టర్ ప్రిస్క్రిప్షన్ ఇస్తేనే మెడికల్ షాపుల నిర్వాహకులు మందులను ఇవ్వాలి. ఈ నిబంధనను ఏ ఒక్క మెడికల్ షాపు నిర్వాహకుడు పాటిస్తున్న దాఖలాలు లేవు. రోగి కానీ, అతని తాలూకా వ్యక్తిగాని వచ్చి ఫలానా మందులు కావాలంటే రిసిప్ట్ లేకున్నా ఇచ్చేస్తున్నారు. ముఖ్యంగా కార్డియాలజీ, సైకియాట్రి, న్యూరాలజీ, బ్రెయిన్ స్ట్రోక్, అబార్షన్, డయాబెటిక్, బీపీ, మెడికల్ షాపుల మాయాజాలంలో డోస్ ఉంటాయి. రిసిప్ట్ పై డాక్టర్ ఎన్ని మందులు రాశారో ఆ మేరకే ఇవ్వాలి. ఆ తర్వాత రోగి మరోసారి వచ్చి వాటిని కావాలని అడిగితే ఇవ్వకూడదు. కాలపరిమితి దాటిన మందులు, నకిలీ మందుల విక్రయాలు కూడా జోరుగా సాగుతున్నాయని మండలంలో ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.? అలాగే రోగి అడిగిన మందు లేకపోతే దానికి బదులుగా మరో కంపెనీకి చెందిన మందులను నిర్వాహకులు అంటగడుతున్నారు. కానీ ఎలాంటి అవగాహన లేనివారు చేస్తున్నారని ఆరోపణలు ఎక్కువగా ఉన్నాయి. కాలం చెల్లిన మందులు వేసుకున్న వారికి వ్యాధి తగ్గకపోగా, కొత్త వ్యాధులు వస్తున్నాయి. దీంతో పట్టణంలో పుట్టగొడుగుల్లా వెలుస్తున్న మెడికల్ దుకాణాలను డ్రగ్ ఇన్స్పెక్టర్ నిత్యం తనిఖీ చేస్తూ, ఆయా దుకాణాలకు లైసెన్సు ఉందా, సర్టిఫికెట్ ఉన్న ఫార్మసిస్టు దుకాణం నిర్వహిస్తున్నారా అనే విషయాలతోపాటు, కాలం చెల్లిన మందుల విక్రయాలు జరుపుతున్నారా..? అనే దానిపై ఇకనైనా అధికారులు దృష్టి సారించి తనిఖీలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు గుసగుసలు ఆడుతున్నారు. డ్రగ్స్ ఇన్స్పెక్టర్ పట్టణంలోకి రాకుండా డాబాలలో మెడికల్ షాఫ్ యజమానులతో కుమ్మక్కై అక్కడే వాళ్లకు రావాల్సిన వాటా తీసుకొని ఆటే వెళుతున్నారు అధికారులకు డబ్బు ఇస్తే చాలు ప్రజలు ఏమైనా పర్వాలేదు ఇలాంటి వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు. అలాగే మండల కేంద్రంలో విచ్చలవిడిగా ఆర్ఎంపీ డాక్టర్లు వారే మెడికల్ షాపులు నిర్వహిస్తూ ఏమీ తెలియని అమాయకుల నుండి జేబులో నింపుకుంటూ మేడలు కట్టిస్తూ మూడు పువ్వులు ఆరు కాయలుగా వారి వ్యాపారం హ్యాపీగా కొనసాగుతూనే ఉన్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. అధికారులు తనిఖీలు నిర్వహిస్తే ఎన్ని దుకాణాలు తెరుచ్చుకుంటాయో ఎన్ని దుకాణాలు మూతపడతాయో వేచి చూడాల్సిందే..

## పోలీసు అమరవీరుల సేవలు చిరస్మరణీయం ..

## ట్రాఫిక్ సిఐ నారాయణ మూర్తి...

**అక్షరవిజేత,భీమవరం :**
యువ చైతన్యమే .. చైతన్య భారత దేశమని, యువతపైనే నేటి దేశం ఆధారపడి ఉందని, యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, నైతిక విలువలతో ముందుకు సాగాలని, పోలీస్ లతోపాటు పెద్దల పట్ల గౌరవంగా ఉండాలని ట్రాఫిక్ సిఐ నారాయణ మూర్తి అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక, జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. పోలీసులు ఎవరిపైనా కక్ష సాధింపుగా ఉండరని, ప్రజా రక్షణే ధ్యేయంగా ముందుకు వెళతామని సిఐ అన్నారు. ఆదిత్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా అనురాధ మాట్లాడుతూ త్యాగాలు చేసిన పోలీసు అమరవీరులను స్మరించుకోవడం ప్రజలందరి బాధ్యత అని, అనునిత్యం ప్రజా రక్షణలో పోలీసు సేవలు ఎనలేనివని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ నిరంతరం ప్రజా రక్షణలో ఉంటూ విది నిర్వహణలో బాధ్యతలు నిర్వర్తించే వారే పోలీసులే అని అన్నారు. అనంతరం విద్యార్థులతో కళాశాల నుంచి జెపి రోడ్డులోని గాంధీజీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ ఆఫీసర్లు మహే ష్,ఏవో సురేష్, ప్రిన్సిపాల్ డాక్టర్ మెంటే హరినాథ్ బాబు, పీజీ డైరెక్టర్ డాక్టర్ తోట రామూర్తి, ప్రిన్సిపల్ కే రాఘవ, నాచు శ్రీవల్లి, కే చాయ దేవి, కే జ్యోతి, పి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.



# హత్య కేసులో నిందితుడు అరెస్టు... చేసిన రాయదుర్గం పోలీసులు...

**అక్షర విజేత రాయదుర్గం :**
పట్టణంలోని హత్య కేసులో నిందితుడు అయిన నాయకుల నాగరాజు అను అతనిని అరెస్టు చేసిన రాయదుర్గం పోలీసులు, fl తన తండ్రిని మచ్చుకొడవలితో బలంగా నరికి హత్య చేసి, ఆపై కోడ్ ప్రమాదముగా చిత్రీకరించే ప్రయత్నము చేసిన నిందితుడు.fl దర్యాప్తులో రాయదుర్గం పోలీస్ వారు చాకచక్యంగా వ్యవహరించి అనతి కాలంలోనే ముద్దాయిని కనిబెట్టి, అరెస్టు చేసిన పోలీస్ వారు, మృతుడు నాయకుల బొమ్మన్నను తన కుమారుడు నాయకుల నాగరాజు హత్య చేసినట్లు పోలీసులు తెలిపారు అంగీకరించి ముద్దాయి భార్యను మృతుడు అవమానకరంగా మాట్లాడినట్లు విషయములో ఇరువురికి మనస్పర్ధల వచ్చి, కక్ష్య పెచ్చుకొని గొడవకు దారి తీసి హత్య జరిగింది తనయుడే తండ్రి పాలిట కాల యముడు రాయదుర్గం టౌన్ సిద్దేశ్వర కాలనీ నందు నివసిస్తున్న నాయకుల బొమ్మన్న, వయసు 51 సం.లు, 5/0 లేట్ నాయకుల సిద్దయ్య, కులం-బోయ %ణ.చీశీ%.1-4-524-81, సిద్దేశ్వర కాలనీ, రాయదుర్గం టౌన్ అనునతను 19.10.2024 వ తేదినాడు సాయంత్రం సుమారు 5.00 గంటకు తన పెదారగుడ్డం వద్ద గల తన తోట నుండి రాయదుర్గం పట్టణానికి వస్తూ మార్గ మద్యలో మెచ్చిరి నుండి రాయదుర్గం వచ్చు దారిలో మృతుడి కొడుకు నాయకుల నాగరాజు ఎదురు వెళ్లి ఇద్దరు నాగరాజు భార్య విషయంలో గోడవపడి మాటా మాటా పెరిగి తన భార్యనే ఇష్టం వచ్చినట్లు మాట్లాడినందుకు తన తో పాటు తెచ్చుకొన్న కొడవలితో మోకాలి వద్ద రెండు సార్లు నరికి బలమైన రక్త గాయములు కలుగజేసి అతనే ఆసుపత్రికి తీసుకొని వచ్చి ఆక్సిడెంట్ గా చిత్రికరించి బందువులకు కూడా అలాగే చెప్పినాడు. ముద్దాయి తన తండ్రిని చంపినట్లుగా బయట పడడంతో పరారీలో వుండగా మృతుని భార్య నాయకుల శివమ్మ తన కొడుకుపై రాయదుర్గం పోలీస్ స్టేషన్ నందు పిర్యాదు చేస్తూ తన భర్తను చంపిన తన కుమారుడు నాయకుల నాగరాజుపై పిర్యాదు ఇవ్వడమైనది fl నాయకుల శివమ్మ పిర్యాదు మేరకు రాయదుర్గం యుపిఎస్ ఇన్ స్పెక్టరు జె. జయా నాయక్ . యుపిఎస్ 203/2024, 103(1), 351 (2) విఎన్ఎస్ ఏ సిటీ ఎం 20.10.2024 వ తేదినాడు ఉదయం 07:00 గం.లకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టడం జరిగింది అన్నారునిందితుడి అరెస్టు వివరాలు...
fl అనంతపురం జిల్లా ఎస్పీ శ్రీ పి. జగదీశ్ ఆదేశాల మేరకు కల్యాణదుర్గం సబ్ డివిజనల్ పోలీసు అధికారి శ్రీ పి రవి బాబు పర్యవేక్షణలో రాయదుర్గం



యుపిఎస్ ఇన్ స్పెక్టరు జయా నాయక్ గ మరియు వారి సిబ్బంది కేసు విదారణలో భాగముగా ఈదినము అనగా 21.10.2024 వ తేదిన మధ్యాహ్నం 03.00 సమయములో రాయదుర్గం మండలము, మెచ్చిరి రోడ్డులో గొల్లపల్లి నరసింహులు తోట ప్రక్కన చింతతోపులో ముద్దాయి అయిన నాయకుల నాగరాజు, వయస్సు 25 సంలు, %ూ/శీ% లేట్ నాయకుల బొమ్మన్న, సిద్దేశ్వర కాలనీ, రాయదుర్గం టౌన్ అను అతనిని అరెస్ట్ చేసి తమదైన శైలిలో విచారించడంతో ముద్దాయి 19.10.2024 వ తేదినాడు సాయంత్రం సుమారు 5.00 గంటలకు తన తండ్రి పెదారగుడ్డం వద్ద గల18:55 తన తోట నుండి రాయదుర్గం పట్టణానికి వస్తూ మార్గ మద్యలో మెచ్చిరి నుండి రాయదుర్గం వచ్చు దారిలో మృతుడి కొడుకు నాయకుల నాగరాజు ఎదురు వెళ్లి ఇద్దరు నాగరాజు భార్య విషయంలో గోడవపడి మాటా మాటా పెరిగి తన భార్యను ఇష్టం వచ్చినట్లు మాట్లాడినందుకు అవమానంగా భావించి తన తో పాటు తెచ్చుకొన్న కొడవలితో మోకాలి వద్ద రెండు సార్లు నరికి అతనే ఆసుపత్రికి తీసుకొని వచ్చి ఆక్సిడెంట్ గా చిత్రికరించి బంధువులకు కూడా అలాగే చెప్పినానని ఒప్పుకొని, నేరానికి మచ్చు కొడవలి మరియు రెండు ఫోనులను సీజ్ చేయడం జరిగిందన్నారు తండ్రిని కొడుకే హత్య చేసిన కేసును నమోదు చేసి నిందితులను అనతి కాలములోనే ముద్దాయిని అరెస్టు చేసిన సీఐ జె. జయా నాయక్ మరియు వారి సిబ్బందిని జిల్లా ఎస్పీ పి . జగదీశ్ ఐపీఎస్ మరియు కళ్యాణదుర్గం డి.ఎస్.పి పి. రవి బాబు అభినందించారు.

# ఎముకలు బలంగా ఉండటం చాలా ముఖ్యం...

## సంజీవిని కేరళ ఆయుర్వేద సెంటర్ లో 200 మందికి ఉచిత ఎముకల సాంద్రత పరీక్షలు...

**అక్షరవిజేత,భీమవరం :**
ఎముకలు బలంగా ఉండటం చాలా ముఖ్యమని, ఏ పని చేయాలన్నా ఎముకల అవసరం లేకుండా చేయడం అసాధ్యమని కేరళ ఆయుర్వేద పంచకర్మ స్పెషలిస్ట్ డా బృందావనం కృష్ణ చైతన్య అన్నారు. భీమవరం చంద్రక హొటల్ పక్కన యూరొ కిడ్స్ స్కూల్ ఎదురుగా ఉన్న చరక సంజీవిని కేరళ ఆయుర్వేద పంచకర్మ రీసెర్చ్ సెంటర్ లో ఉచిత ఎముకల సాంద్రత పరీక్షలు (బిఎండి) లను నిర్వహించారు. డా కృష్ణ చైతన్య మాట్లాడుతూ చాలా మంది ఎముకల ఆరోగ్యం గురించి నిర్లక్ష్యం వహిస్తారని, ఎముకలు అరిగిపోయి దెబ్బ తిన్నా దాని ప్రబావం శరీరం మీద చూపిస్తుందని, వయసు రీత్యా ఎముకల బలహీనంగా మారుతుంటాయని, అందుకే ఆహారంతోపాటు జీవనశైలిలో మార్పులు చేసుకోవాలన్నారు. అనంతరం 200 మంది మోకాలు, వెన్ను, మెడ, మడమ, భుజం నొప్పి, కండరాల ఒత్తిడి, బెణుకు, టెన్నిస్ ఎల్బో, పక్షవాతం తదితర వాటిపై ఉచిత



ఎముకల పరీక్షలు నిర్వహించుకున్నారు.

# రీ సర్వే గ్రామసభలు తహసిల్దార్ అనిల్ కుమార్

**అక్షర విజేత డి హిరేహల్** అనంతపురం జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు గతములో జరిగిన రీసర్వే కార్యక్రము నందు గల సమస్యల పరిష్కార విషయమై రాష్ట్ర ప్రభుత్వ గ్రామ సభలు నిర్వహించ తలచినది. ఇందులో భాగాంగా ఈక్రింద తెలిపిన షెడ్యూలు మేరకు గ్రామ సభలు జరుగును 22/10/2024 ఉ - మలపనగుడి మ.- హెచ్.సిద్ధాపురం23/10/2024 ఉ - ఓబుళాపురం మ. - హిర్దేహాల్ 24/10/2024 ఉ - డి.హిరేహల్ మ. - హెచ్.హొసహల్లి25/10/2024 ఉ - మడెనహల్లి మ. - జాజరకల్26/10/2024 ఉ - లింగమనహల్లి మ. - లక్ష్మీపురం 28/10/2024 ఉ - నాగలాపురం మ. - సోమలాపురం29/10/2024 ఉ - హులికల్ కావున రైతులు ప్రతి ఒక్కరూ ఈ యొక్క గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ అనిల్ కుమార్ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.

# నేడు శ్రీరాముడు సీతాదేవి వారి కళ్యాణ మహోత్సవం

**రామసముద్రం అక్టోబర్ 22 అక్షర విజేత.**
మండలంలోని పెద్దకురప్పల్లె గ్రామ పంచాయతీ తిరుమలరెడ్డిపల్లి గ్రామంలో శ్రీ సీతారామస్వామి వారి కల్యాణమహోత్సవం బుధవారం సాయంత్రం సీతరాముల వారికి అభిషేకం మరియు కళ్యానోత్సవం వైభవంగా నిర్వహిస్తామని గ్రామస్తులు గ్రామ పెద్దలు తెలియ చేసారు. రాత్రి స్వామి వారు పురవీదుల్లో ఊరేగింపు నిర్వహించడం జరుగుతుందన్నారు. స్వామి వారి ఊరేగింపు సందర్భంగా గ్రామం మొత్తం విద్యుత్ దీపాలంకరణతో గ్రామం మొత్తం కళకళలాడుతుంది. బంధువుల రాకతో గ్రామం సందడిగా మారింది. ఈ కార్యక్రమానికి మండల ప్రజలు భక్తులు



అధిక సంఖ్య లో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ ధర్మకర్తలు,గ్రామపెద్దలు, గ్రామస్తులు తెలిపారు.

# త్వరలోనే మావుళ్ళమ్మకు స్వర్ణవస్త్రాం...

# మావుళ్ళమ్మకు 18 గ్రాముల బంగారం విరాళం...

**అక్షరవిజేత,భీమవరం :**
భీమవరం మావుళ్ళమ్మ అమ్మవారికి దాతలు భక్తులు వివిధ రూపాల్లో విరాళాలు అందిస్తున్నారని, త్వరలోనే అమ్మవారికి స్వర్ణవస్త్రాన్ని పూర్తి చేస్తామని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. పట్టణానికి చెందిన బి వీరేంద్రబాబు, దేవి కృష్ణ ప్రభ దంపతులు (ఆదిత్య ఆక్వా) 18 గ్రాముల 190 మిల్లి గ్రామాల బంగారాన్ని ఎమ్మెల్యే అంజిబాబు చేతుల మీదుగా ఆలయ ఈవో బుద్దా మహాలక్ష్మి నగేష్ కు అందించారు. దాతలను ఆలయ మర్యాదలతో సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మన్ కారుమూరి సత్యనారాయణ మూర్తి, మాజీ ట్రస్ట్ సభ్యులు లంకి చిన్ని, ముచకర్ల శివ, జనసేన రాయలం యర్రంశెట్టి శివకృష్ణ, రామాయణం శ్రీనివాసరావు, కొప్పినిడి భాస్కరరావు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సూరపురాజుపేట,బిళ్ళ నందూరు గ్రామంలో రెండో విడత

# పొలం పిలుస్తుంది కార్యక్రమం.....

# వ్యవసాయ శాఖ అధికారి చంద్రశేఖర్.





**అక్షర విజేత కోటనందూరు.**
కాకినాడ జిల్లా కోటనందూరు మండలంలో సూరపు రాజుపేట మరియు బిళ్ళ నందురు గ్రామాలలో, వ్యవసాయ అధికార ఆధ్వర్యంలో రెండో విడత పొలం పిలుస్తుంది కార్యక్రమం మంగళవారం జరిగింది.ఈ సమావేశంలో శేఖర్ మాట్లాడుతూ వరిపంటపై రైతులకు పలు సూచనలు ఇచ్చారు.అనంతరం వరి పొలం పరిశీలన చేసి సీజన్ లో వచ్చే తెగుళ్ల నివారణ చర్యలు చేపట్టమని తెలియజేశారు, అలాగే ఎరువుల యాజమాన్యం నీటి యాజమాన్యం గురించి సూక్ష్మధ పాప నివారణకు జింక్ సల్ఫేట్ ను కూడా పిచికారి చేయాలని వ్యవసాయ అధికారి తెలియజేశారు . రైతులు అన్నదత సుఖీభవ కోసం వ్యవసాయ యాంత్రికరణలో భాగంగా తార్పల్లిన్లు, ఆయిల్ ఇంజన్లు, స్ప్రేయర్స్ తొందరగా ఇవ్వాలన్నారు. ఈకార్యక్రమంలో గ్రామాల రైతులు మరియుపట్టు పరిశ్రమ శాఖ, వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ వ్యవసాయ విస్తరణ అధికారి శివకుమారి ,సిబ్బంది వి ఏ ఏ భవాని, పీహెచ్ఏ శ్రీను పాల్గొన్నారు.

# ఫైర్ స్టేషన్ కు ఆర్వో వాటర్ ప్లాంట్ అందజేత...



**అక్షరవిజేత,భీమవరం :**
24 గంటల ప్రభుత్వ శాఖల్లో అగ్ని మాపక శాఖ ఒకటని, ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రభుత్వంతో పాటు దాతలు స్వచ్ఛంద సంస్థలు సహకా రాలు అందించడం గొప్ప విశేషమని భీమవరం ఫైర్ ఆఫీసర్ సిహెచ్ సూర్య ప్రకాష్ రావు అన్నారు. భీమవరం ఫైర్ స్టేషన్ కు ఆర్వో వాటర్ ప్లాంట్ ను దాతల సహకారంతో అందించే కార్యక్రమాన్ని శ్రీవిజ్ఞా నవేదిక ఆధ్వర్యంలో నిర్వహిం చారు. నిర్వాహకులు చెరుకు వాడ రంగసాయి మాట్లాడు తూ చాలా కాలంగా ఉన్న ఉద్యోగస్తులకు మంచినీటి సౌకర్యం లేకపోవడం మా దృష్టికి వచ్చిందని, మ మిత్రులు అరసవల్లి సుబ్రమ ణ్యం వారి ట్రస్ట్ ద్వారా జిల్లా యాదవుల సంఘం నాయ కులు కొండ్రు శ్రీనివాస్ ఆర్థిక సహకారంతో ఆర్వో వాటర్ ప్లాంట్ అందించామని తెలిపారు. కార్యక్రమంలో దాతలు అరసవల్లి సుబ్రమ ణ్యం, కొండ్రు శ్రీనివాస్, ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీశైలం ప్రాజెక్టులో విద్యుత్ సమస్యపై ఏఐటియుసి సిపిఐ ధర్నా




**అక్షరవిజేత, శ్రీశైలం ప్రాజెక్ట్ :**
శ్రీశైలం మండలం సున్నిపెంట గ్రామంలో మంగళవారం ఎస్పీడీసీఎల్ సబ్ స్టేషన్ వద్ద దాదాపు 50 మందితో ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కే.నాగిరెడ్డి,మాట్లాడుతూ సున్నిపెంటలో గత 15 రోజుల నుండి విద్యుత్తు అనేకమార్లు రావటం పోవటం జరుగుతుంది ఎప్పుడు విద్యుత్తు ఉంటుందో పోతుందో ఇక్కడ తెలియని పరిస్థితి ఉంది అంతేకాకుండా ఈ మధ్యకాలంలో విపరీతమైన వర్షాల వల్ల దోమల పోటు ఇంకా ఎక్కువగా ఉన్నది ఈ నేపథ్యంలో ఇటు హాస్పిటల్ నందు మందులు ఇచ్చుటకు వాటర్ సప్లై, ప్రభుత్వ ఆఫీసులో విద్యుత్ లేక చాలా ఇబ్బంది ఎదుర్కొంటున్నాం ప్రధానంగా ఈ విషయాన్ని ఇక్కడ సంబంధించిన అధికారులకు తెలిపిన దానికి సంబంధించిన మ్యాన్ పవర్ పూర్తిస్థాయిలో లేనందువలన సమయాన్ని కూలంగా విద్యుత్ మరమ్మతులు చేయడం లేదు దీని మూలంగా ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. మరియు అకాల వర్షాలకు రోడ్లమీద విపరీతంగా నీళ్లు చెరువు లాగా తలపించడం నీళ్లలో గుంతలు తెలియక లైటింగ్ లేక వాహనదారులకు పడిపోవటము గాయాలు అవటం తరచుగా జరుగుతున్న పరిణామం దీనిని ఏఐటియుసిగా సిపిఐ గా ఖండిస్తూ ఏఈ. ప్రసాద్ కు వినతి పత్రం ఇవ్వడం అయినది ఇప్పటికైనా ఎస్ఈ.నంద్యాల డిఇ.ఆత్మకూర్ జోక్యం చేసుకొని ఇక్కడ మ్యాన్ పవర్ పెంచి పూర్తిస్థాయి అధికారులను నియమించి విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతరం సరఫరా చేయాలని డిమాండ్ చేయడమైనది లేని పక్షంలో ప్రజలందరినీ కలుపుకొని పెద్ద ఉద్యమానికే శ్రీకారం చుడతామని హెచ్చరించడమైనది.

# ప్రతిభ కలిగిన విద్యార్థులను ప్రోత్సహించాలి...

## విద్యార్థులకు రూ 10 వేలు ఆర్థిక సహాయాన్ని అందించిన ఎమ్మెల్యే అంజిబాబు...



అక్షరవిజేత,భీమవరం :
ప్రతిభ కలిగిన విద్యార్థులను ప్రోత్సహించాలని, ప్రతిభకు పేదరికం అడ్డుకాదని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాల యంలో భీమవరం పట్టణం 7వ వార్డు గాంధీనగర్ కు చెందిన నిమ్మకాయల భాస్కర్, నిమ్మకాయల హేమ నాగ దుర్గ దంపతుల కుమారుడు, కుమార్తె నిమ్మకాయల సుబ్రహ్మణ్యం (9వ తరగతి), నిమ్మకాయల పార్ధు (6వ తరగతి) ల చదువు నిమిత్తం దాతల సహకారంతో రూ 10 వేలు ఎమ్మెల్యే అంజిబాబు చేతుల మీదుగా అందించారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ దాతల సహకారంతో చదువుకున్న విద్యార్థులెందరో ఉన్నతస్థాయిలో స్థిరపడ్డారని, దాతలందిస్తున్న సహకారం అద్వితీయమని అన్నారు. ప్రతి విద్యార్థి చదువుకుని ఉన్నతస్థాయికి చేరుకోవాలని, ఆర్థిక లేమితో భీమవరం నియోజకవర్గంలో ఎవరైనా విద్యార్థులు ఉంటే మా దృష్టికి వస్తే వారి చదువుకు సహకారం అందిస్తామని అన్నారు. కార్యక్రమంలో పొత్తూరి బాపిరాజు, కారుమూరి సత్యనారాయణ మూర్తి, నల్లం చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

# క్లాప్ డ్రైవర్స్ జీతాలు ఇప్పించాలని ఎమ్మెల్యేకు వినతి....

## అధికారులతో మాట్లాడి సమస్యను పటిష్కరిస్తా .. ఎమ్మెల్యే అంజిబాబు...



అక్షరవిజేత,భీమవరం :
భీమవరం పురపాలక సంఘం ప్రజారోగ్య విభాగంలో పని చేస్తున్న 35 మంది క్లాప్ వెహికెల్స్లు క్లాప్ డ్రైవర్లకు జీతాలు ఇప్పించవలసిందిగా ఎమ్మెల్యే పులపర్తి రామాంజనే యులు (అంజిబాబు) కు భీమవరం మున్సిపల్ క్లాప్ డ్రైవర్స్ యూనియన్ సభ్యు లు వినతిపత్రాన్ని అందిం చారు. ఆగస్టు, సెప్టెంబరు, రెండు నెలల జీతాలు ఇవ్వ లేదని, ఇప్పుడు మూడో నెల కూడా వస్తుందని, పెండింగులో ఉన్న మా జీతాలు ఇప్పించవ ల సిందిగా కోరుతున్నామని అన్నారు. ప్రస్తుతం విధులు నిలుపుదల చేశామని, మ సమస్యలను పరిష్కరించాలని కోరారు. దీనిపై ఎమ్మెల్యే అంజి బాబు స్పందించి అధికారుల తో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. యూనియన్ సభ్యులు చెల్ల బోయిన రంగారావు, సిహెచ్ కుమార్, రేవు వెంకట రమణ, కేతా శ్రీను తదితరులు పాల్గొన్నారు. కోసం మున్సిపల్ కమీషనర్ వద్దకు వెళ్ళి మాకు జీతాలు లేని కారణంగా మేము ఇంటి అద్దెలు, కరెంటు బిల్లులు, చెల్లించ లేక మరియు పిల్లలతో కుటుంబ పోషణ జరుపుటకుచాలా ఇబ్బందులు పడుచున్నాము అని తెలియ చేసినాము. కమీషన ర్గారు ప్రస్తుతం క్లాప్ వెహికల్స్కు మున్సిపాలిటీ ద్వారా తీసుకుని డ్రైవర్ల జీతాలు, వెహికల్స్ కు ఆయిల్స్ మరియు వెహికల్ రిపేర్లు చేయించగలవారమని మాకు తెలియచేసినారు. కానీ మేము రెండునెలల జీతాలు యిప్పిం చి మా యొక్క కుటుంబాల పోషణ కు సహకరించవలసినదిగా కోరినాము. అయినా మాకు రావలసిన రెండునెలల పెండింగుజీతాలు యివ్వని కారణంగా అక్టోబరు నెల 10 వతారీఖు వరకూ మా విధులు నిర్వర్తించుచూ ది 11-10-2024 నుండి మా విధులకు నిలుపుదల చేసినాము. మరలా వెళ్ళి మున్సిపల్ కమీషనర్ ని వెళ్ళి అడగగా మీరు విధులకు రాని కారణంగా మేము ఆఫీసు ద్వారా వేరే ప్రైవేటు ట్రాక్టర్లు తో పనిచేయుంచుచున్నాము. అని చెప్పినారు. మీ డ్రైవర్లు మాకు అక్కర్లేదని తెలియచేసి నారు.

# ప్రభుత్వ పాఠశాలలో వాటర్ ప్లాంట్లను మరమ్మతులు చేయించాలి...

## రేకుల షెడ్డులో తరగతులు నిర్వహిస్తున్న ప్రైవేటు స్కూళ్లను సీజ్ చేయాలి...

## ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు బంగి శివ ఏఐఎస్ఎఫ్....



అక్షర విజేత రాయదుర్గం
:అనంతపురం జిల్లా ఇన్చార్జి విద్యాశాఖ అధికారికి వినతి పత్రం అందజేశారు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు బంగి శివ ఏఐఎస్ఎఫ్ తాలూకా ఉపాధ్యక్షుడు మాధవ్ ఏఐవైఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కొట్రేష్ మాట్లాడుతూ రాయదుర్గం నియోజవర్గం వ్యాప్తంగా ఎక్కడ చూసినా ప్రతి ప్రభుత్వ స్కూల్లో నాడు నేడు వాటర్ ప్లాంట్ పనిచేయడం లేదు అన్నారు విద్యార్థులకు సకాలంలో త్రాగునీరు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు కొన్ని పాఠశాలలో అయితే బయట నుంచి ఫిల్టర్ క్యాన్లను విద్యార్థులకు తెప్పిస్తున్నారు త్రాగడానికి వెంటనే విద్యార్థిని విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని వాటర్ ప్లాంట్లను మరమ్మతులు చేయించి విద్యార్థులకు త్రాగునీరుఅందుబాటులోకి తేవాలి అదేవిధంగా రాయదుర్గం నియోజవర్గం బొమ్మనహాళ్ మండలం ప్రైవేట్ మేధా స్కూల్లో రేకుల షెడ్డులో తరగతులు నిర్వహిస్తున్నారు సెయింట్ పాల్ భావన క్రిసెంట్ తదితర ప్రైవేటు రేకుల షెడ్ లోనే ఇప్పటికే తరగతులు నిర్వహిస్తున్న సందర్భాలు ఉన్నాయి భావన స్కూల్లో నిర్మాణం జరుగుతున్న అలానే తరగతులు నిర్వహిస్తున్నారు అన్ని తనికి చేయడానకి వచ్చిన డిప్యూటీ డీఈవో వారికి పలు సమస్య లపై నోటీస్ సర్వ్ చేయడం కూడా జరిగింది అని తెలిపారు చాలా ప్రైవేట్ స్కూళ్లలో ఇంటర్ డిగ్రీ చదివిన విద్యార్థులు ఉపాధ్యాయులుగా కొనసాగుతున్నారు ఇలాంటి వాటికి విద్యాశాఖ అధికారులు ఎలాంటి అనుమతులు ఇచ్చారో అర్థం కావటం లేదు అని తెలిపారు ఈ సమస్యలపై గుర్తించి తక్షణమే చర్యలు తీసుకోవాలి అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో వెంటనే వాటర్ ప్లాంట్లను మరమ్మతులు చేపట్టాలని రాయదుర్గం పట్టణంలో పలు ప్రైవేట్ స్కూల్స్ తనకి చేయడానికి వచ్చిన ఇన్చార్జ్ విద్యాశాఖ అధికారి ఈ సమస్యలపై వినతి పత్రం విద్యార్థి యువజన సంఘాలుగా అందజేయడం జరిగింది అన్నారు తక్షణమే సమస్యలను పరిష్కారం చేయాలని కోరారుప్రభుత్వ పాఠశాలలో

# అంగరంగ వైభవంగా వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

## వాడపల్లి దేవస్థానంలో బ్రహ్మోత్సవాలు ప్రారంభ కార్యక్రమంలో ఎమ్మెల్యే సత్యానందరావు

22 అక్టోబర్ 2024 అక్షర విజేత వాడపల్లి
ఏడు శనివారాల దేవుడిగా భక్తులకు కోరిన కోర్కెలు తీర్చే కోనసీమ తిరుపతి వాడపల్లి వేంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు.స్వామివారి బ్రహ్మోత్సవాలు ప్రారంభ కార్యక్రమంలో సత్యానందరావు దంపతులు పాల్గొన్నారు.బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.అధికారుల పర్యవేక్షణలో అన్ని ఏర్పాట్లు చేశామని సత్యానందరావు చెప్పారు. ఈ కార్యక్రమంలో ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్ ), కాయల జగన్నాధం, ఏపుగంటి వెంకటేశ్వరరావు మరియు తదితరులు పాల్గొన్నారు.



# చెక్ డ్యామ్ పరిశీలించిన అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న



అక్షర విజేత డి హిరేహల్
అనంతపురం జిల్లా రాయదుర్గం తాలూకా డి హిరేహల్ మండలం నందు సోమలాపురం గ్రామంలోని చెక్ డ్యామ్ ను దెబ్బతిన్న స్థలాన్ని అసిస్టెంట్ కలెక్టర్ ఇంచార్జ్ కళ్యాణదుర్గం ఆర్డిఓ వినూత్న తహసిల్దార్ తో కలిసి పరిశీలించడం జరిగింది. గ్రామ పెద్దలు మరియు డిపార్ట్మెంట్ అధికారులకు పలు సూచనలను అందించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ ఇన్చార్జ్ ఆర్డిఓ వినూత్న తహసిల్దార్ అనిల్ కుమార్ సోమలాపురం ఎంపీటీసీ మొండి మల్లికార్జున వీఆర్వోలు రఘు టిడిపి ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.ద

# బంతిపూల కి ధరల లేక కన్నీరు అవుతున్న రైతన్నలు



రామసముద్రం.అక్టోబర్ 22 అక్షర విజేత.
రామసముద్రం మండలం లో బంతిపూలు చామంతి సాగు జోరుగా చేశారు.దసరాకి నామమాత్రంగా ధర పలికిన గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాల వలన పూలు కూడా అధికంగా రావడంతో ధరలో పూర్తిగా ఒక్కసారిగా కుప్పకూలిపోయాయి. మండలంలోని పూలన్నీ దిన్నె పల్లె గేట్లో మార్కెట్ కి వస్తుంటాయి అక్కడ నుండి చెన్నై తిరుపతి బెంగళూరు విజయవాడ గుంటూరు విశాఖపట్నం నెల్లూరు హైదరాబాద్ ఇలా మొదలగు ప్రధాన మార్కెట్లకు వెళుతుంటాయి. అక్కడ కనీసం పూలకి ధర లేకపోవడంతో వెళ్లిన వాహనాలు తిరిగి తీసుకెళ్లిన పూలని తిరిగి తీసుకొచ్చి దారి మధ్యలో పారుపోయాల్సి వస్తుందని రైతన్న లో వాపోతున్నారు. అక్కడ బంతిపూలు ఐదు రూపాయలు,చామంతి 15 రూపాయలు, గులాబీ పూలు 30 రూపాయలు పలుకుతున్నాయని బంతిపూల సాగు చేయాలంటే ఒక ఎకరంకు దాదాపు లక్ష రూపాయలు ఖర్చు వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పూలు కోసే కూలి ఒక వ్యక్తికి 500 రూపాయలు ఖర్చు వస్తుందని ఒకసారి ఎకరమకు మందు పిచికారి చేస్తే పదివేల రూపాయలు ఖర్చు అవుతుందని పంట బాగా వచ్చినా కానీ ధర లేకపోవడంతో మేము కోలుకోలేకపోతున్నామని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం బంతిపూల రైతులను ఆదుకోవాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో బంతిపూల రైతులు తదితరులు పాల్గొన్నారు.ద

# మలపనగుడి లో గ్రామసభ



అక్షర విజేత డి హిరేహల్
అనంతపురం జిల్లా రాయదుర్గం తాలూకా డి.హీరేహాల్ మండల పరిధిలోని మలపనగుడి గ్రామంలో రీ సర్వే గ్రామసభను తహసిల్దార్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో అధికారులు గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ అనిల్ కుమార్ మాట్లాడుతూ భూ సమస్యలు పరిష్కరించేందుకు ఈ కార్యక్రమం చేపట్టామని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు రైతులు పాల్గొన్నారు.

# సాతనూర్ పులికనుమ పంప్ హౌస్ పైప్ లైన్ లీకేజ్ ద్వారా భారీ ఎత్తున ఎగిసిపడుతున్న నీళ్లు

అక్షర విజేతా మంత్రాలయం,
సాతనూరు పులికనుమ పంప్ హౌస్ పైప్ లైన్ లీకేజ్ అవ్వడం ద్వారా పెద్ద ఎత్తున పొలాలు నీట మునిగాయి జంపాపురం, సాతనూర్ గ్రామాల 50 ఎకరాలు పత్తి మిర్చి పంట పొలాలకు భారీగా నష్టం వాటిల్లింది పత్తి మిర్చి పంట పొలాలకు భారీగా పెట్టుబడి పెట్టిన రైతులకు నష్టం వాటిల్లింది,చేతికి అందిన పంట నీట మునగడంతో లబోదిబో అంటున్నా రైతులు, పులికనుమ ప్రాజెక్ట్ అధికారులు వెంటనే పైప్ లైన్ మరమ్మత్తులు చేయాలని కోరుచున్నారు,రైతులను వెంటనే ప్రభుత్వం ద్వారా తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని రైతులు కోరుతున్నారు,నడుంకేరి రంగస్వామి మహాదేవ, ఈడిగి మల్లి రామిరెడ్డి, జంపాపురం వీరారెడ్డి.

## నవ భూమి విలేఖరి ఆరిఫ్ వివాహ వేడుకల్లో పాల్గొన ఎమ్మెల్యే.వై.బాలనాగి రెడ్డి

**అక్షర విజేత మంత్రాలయం,**
ఆదోనిలో జరిగిన కౌతాళం జగద్గురు ఖాదర్ లింగ స్వామి దర్గ తాత మనవరాలి పెళ్లి వేడుకల్లో మంత్రాలయం నియోజకవర్గం ఏపీయూడబ్ల్యూజే యూనియన్ నాయకులు కౌతాళం నవభూమి విలేఖరి ఆరిఫ్ వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులకు.వై బాలనాగి రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు.అలాగే ఈ కార్యక్రమమునకు వైఎస్ఆర్సీపీ మండల అధ్యక్షులు దేశాయ్ ప్రహల్లదాచారి కో-ఆప్షన్ మెంబర్ మబూసాబ్,ఎంఎల్ఏ పిఏ వెంకట రామరెడ్డి,సర్పంచ్ పాల్ దినకర్,వైస్ ఎంపిపి బుజ్జీ స్వామి,బాపురం గురునాథ్ రెడ్డి,ఉప సర్ప%శీ%చ్ సక్కరి తిక్కయ్య,మాజీ చైర్మన్ వడ్డే రమన్న,మాజీ సర్పంచ్ అవతారం,ఉమాపతి,సమ్మద్ భాష,వెంకోబా,సుగురప్ప,పూజారి లింగన్న,వార్డ్ మెంబర్ రామకృష్ణ,ఇద్దురుష్, ఇబ్రహీం,తయార్ వలి,కే. ఈరన్న,బడినేహాలు మౌల,మసాలనాగరాజు,తదితరులు పాల్గొన్నారు.వీరిని పెళ్లి పెద్దలు



పూలమాలతో ఘనంగా సన్మానించారు.

## రాయదుర్గం పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఉన్నా... జెండా కట్ట వద్ద గ్యార్మీ వేడుకలు...

**అక్షర విజేత రాయదుర్గం**
:పట్టణ పోలీస్ స్టేషన్ సమీపంలోని మహబూబ్ సుభాని జెండా కట్ట వద్ద గౌసే పాక్ గార్వి కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమం డిఎస్పి ఆదేశాల మేరకు బర్కత్ షావలి దర్గా కమిటీ సభ్యులు మరియు బ్రెడ్ శర్మాస్ వలి, చమ్మా అస్లాం, లడ్డూ షఫీ, అబూబకర్, ఖాజి మహ్మద్ సైఫుల్లా, ఖాజా పీరా ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాయదుర్గం శాసనసభ్యులు కాలువ శ్రీనివాసులు, డిఎస్పి రవిబాబు మరియు అబ్దుల్ వహాబ్ జామి ఖాదిరి హాజరయ్యారు. ఈ సందర్భంగా, ఫాతిహా మరియు ప్రత్యేక ప్రార్థన నిర్వహించి, అనంతరం భారీ సంఖ్యలో హాజరైన వారికోసం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.తరువాత, కాలువ శ్రీనివాసులు తన ప్రసంగంలో మాట్లాడుతూ, మహబూబ్ సుభాని గౌసే పాక్ గార్వి జరుపుకోవడం ఒక గొప్ప అదృష్టమని, ఈ విధంగా విస్తృతంగా నిర్వహించడం ఆనందంగా ఉందని అన్నారు. మహబూబ్ సుభాని ఖుత్బె రబానీ షాహే జీలాని రహ్మతుల్లా అలై అడుగుజాడల్లో నడిచి, ప్రతి ఒక్కరూ ప్రవక్త మహ్మద్ సల్లలాహు అలైహి వ సల్లం చూపిన మార్గంలో జీవించాలన్నారు. అన్ని మతాలు మనవే అని, మనవరకు సేవ చేయడం ప్రతి ఒక్కరి ధర్మమని, అందరూ సోదర భావంతో కలిసి ఉండాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐలు జయ నాయక్, వెంకటరమణ, తహసిల్దార్ నాగరాజు, ఎస్సైలు వలి భాష, బాలరాజు, అడ్వకేట్ అబ్దుల్ వహాబ్, కనేకల్ ఫక్రుద్దీన్, రిటైర్డ్ ఎస్ఐ హైదర్ అలీ, అహ్మద్, హాఫీస్ అమానుల్లా, ముజాహిద్ రజా, రహమతుల్లా అష్రఫీ, పసుపులేటి నాగరాజు, హనుమంత్ రెడ్డి, ఖాజా, కౌన్సిలర్ ఫక్రుద్దీన్, గౌని ఉపేందర్ రెడ్డి, నారాయణస్వామి, నిజాముద్దీన్, దేవసముద్రం ఖలందర్,సిద్ధిక్ మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గౌసే పాక్ గార్వి వేడుకల్లో ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు

**రాయదుర్గం రూరల్ అక్టోబర్ 22 ఆంధ్రప్రభ న్యూస్**
పాక్ రాయదుర్గం పోలీస్ స్టేషన్ సమీపంలోని మహబూబ్ సుభాని జెండా కట్ట వద్ద గౌసే పాక్ గార్వి కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమం డిఎస్పి ఆదేశాల మేరకు బర్కత్ షావలి దర్గా కమిటీ సభ్యులు మరియు బ్రెడ్ శర్మాస్ వలి, చమ్మా అస్లాం, లడ్డూ షఫీ, అబూబకర్, ఖాజి మహ్మద్ సైఫుల్లా, ఖాజా పీరా ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాయదుర్గం శాసనసభ్యులు కాలువ శ్రీనివాసులు, డిఎస్పి రవిబాబు మరియు అబ్దుల్ వహాబ్ జామి ఖాదిరి హాజరయ్యారు. ఈ సందర్భంగా, ఫాతిహా మరియు ప్రత్యేక ప్రార్థన నిర్వహించి, అనంతరం భారీ సంఖ్యలో హాజరైన వారికోసం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.తరువాత, కాలువ శ్రీనివాసులు తన ప్రసంగంలో మాట్లాడుతూ, మహబూబ్ సుభాని గౌసే పాక్ గారి గార్వి జరుపుకోవడం ఒక గొప్ప అదృష్టమని, ఈ విధంగా విస్తృతంగా నిర్వహించడం ఆనందంగా ఉందని అన్నారు. మహబూబ్ సుభాని ఖుత్బె రబానీ షాహే జీలాని రహ్మతుల్లా అలై అడుగుజాడల్లో నడిచి, ప్రతి ఒక్కరూ ప్రవక్త మహ్మద్ సల్లలాహు అలైహి వ సల్లం చూపిన మార్గంలో జీవించాలన్నారు. అన్ని మతాలు మనవే అని, మనవరకు సేవ చేయడం ప్రతి ఒక్కరి ధర్మమని, అందరూ సోదర భావంతో కలిసి ఉండాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐలు జయ నాయక్, వెంకటరమణ, తహసిల్దార్ నాగరాజు,



ఎస్సైలు వలి భాష, బాలరాజు, అడ్వకేట్ అబ్దుల్ వహాబ్, కనేకల్ ఫక్రుద్దీన్, రిటైర్డ్ ఎస్ఐ హైదర్ అలీ, అహ్మద్, హాఫీస్ అమానుల్లా, ముజాహిద్ రజా, రహమతుల్లా అష్రఫీ, పసుపులేటి నాగరాజు, హనుమంత్ రెడ్డి, ఖాజా, కౌన్సిలర్ ఫక్రుద్దీన్, గౌని ఉపేందర్ రెడ్డి, నారాయణస్వామి, నిజాముద్దీన్, దేవసముద్రం ఖలందర్,సిద్ధిక్ మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమమే ఎన్డీఏ కూటమి లక్ష్యం గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు

### మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ కార్యక్రమం

**అక్షర విజేత, గోపాలపురం**
అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళు లాంటివని గ్రామాల అభివృద్ధి తో పాటు ప్రజల సంక్షేమాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తేనే దేశం అభివృద్ధి చెందుతుందని గోపాలపురం ఎమ్మెల్యే మద్ది పాటివెంకటరాజు అన్నారు.మంగళవారం ఆరు గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు షుమారు కోటి పది లక్షల రూపయలతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.ముందుగా నల్లజర్ల గ్రామంలో ముప్పై అయిదు లక్షల రూపాయల అంచనా, వ్యయంతో అభివృద్ధి పనులు ప్రారంభించారు.అనంతరం,
గన్నాధపురం.మారెళ్లమూడి.సింగరాజుపాలెం.ఆవపాడు.ప్రకాశరావుపాలెం. గ్రామాల్లో సి సి.రోడ్లు. సిసీ.డ్రైనేజీ. కల్వర్టు.మొదలగు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.గత ఐదేళ్ల పాలనలో అభివృద్ధి లేకపోగా సంక్షేమం ఊసెత్తలేదని అన్నారు. టిడిపి అభివృద్ధితోపాటు, పేదల సంక్షేమంలో ముందుంటుందని తెలిపారు. జగన్నాధపురంలో,వరద వచ్చినప్పుడు గ్రామం నీట మునిగిపోతుందని సమస్యను ఎమ్ ఎల్ ఏ.కు విన్నవించుకున్నారు.భవిష్యత్ లో ఆవిధంగా జరగకుండా చర్యలు చేపడతానని,ఆయన వారికి హామీ ఇచ్చారు.కార్యక్రమంలో మండల పార్టీఅధ్యక్షులు తాతిన సత్యనారాయణ. యలమాటి శ్రీనివాసరావు.యద్దన పూడి బ్రహ్మ రాజు. కొటారు గాంధీ. షేక్ మీరా సాహెబ్. అచ్యుత సత్యనారాయణ. కొత్తూరి జాన్ విక్టర్ బాబు. గద్దె బాలగంగాధర్ తిలక్. ప్రగడ శ్రీనివాసరావు. సంకు శ్రీనివాసరావు. మైనం చంద్రశేఖర్. కందేపు వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.ఫోటో రైట్ అప్/ప్రకాశరావుపాలెం లో సి సి రోడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో మద్ది పాటి.



## మంత్రిని కలిసిన మెట్టా బుచ్చిరాజు



**అక్షర విజేత / బుట్టాయిగూడెం.**
ఆంధ్రప్రదేశ్ పౌర సరఫరాల శాఖ మరియు ప్రస్తుత ఏలూరు జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ ను బుట్టాయిగూడెం జనసేన మండలాధ్యక్షులు మెట్టా బుచ్చిరాజు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా బుచ్చిరాజు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన అనతి కాలంలోనే మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి మంత్రికి వివరించడం జరిగిందని, ప్రభుత్వం పట్ల స్థానిక ప్రజలు సంతృప్తికరంగా ఉన్నారని తెలియజేశారు. ఉచిత ఇసుక విధానం వలన అందరికీ పని లభిస్తుందని, నిర్మాణ పనులు వేగవంతం అయ్యాయని వివరించారు. పార్టీని బలోపేతం చేయడానికి కార్యకర్తలతో కలసి ముందుకు సాగుతున్నామని మంత్రికి తెలిపారు. బుట్టాయిగూడెం మండల అభివృద్ధికి నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించారని బుచ్చిరాజు వెల్లడించారు.

## సైబర్ నేరాలకు అవగాహనతోనే అడ్డుకట్ట.. అప్రమత్తంగా ఉండాల్సిన బాధ్యత మనదే..

### గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న కెఎల్ యు విద్యార్థులు

### ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఇంటింటి అవగాహన కార్యక్రమం



**అక్షరవిజేత,దుగ్గిరాల**
రోజుకో కొత్త పంథాలో మోసాలకు పాల్పడుతున్న సైబర్ నేరాలకు గురికాకుండా ఉండాలంటే వాటిపై అవగాహనతోనే అడ్డుకోవచ్చునని కెఎల్ యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ డాక్టర్ కె.సుబ్రహ్మణ్యం అన్నారు. మంగళవారం దుగ్గిరాల మండలంలోని శృంగారపురం గ్రామంలో కంప్యూటర్ సైన్స్ ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో వాలంటీర్లు ఇంటింటికి తిరిగి సైబర్ నేరాలపై అవగాహన కల్పించినట్లు ఆయన పేర్కొన్నారు. సైబర్ నేరాలు ఎక్కువగా ఫేస్ బుక్, ట్విట్టర్, ఇన్ స్టాగ్రాం, వాట్సాప్, టెలీగ్రాం, ఓఎల్ఎక్స్ తదితరసోషల్ మీడియా ద్వారానే జరుగుతున్నాయని, వాటిల్లో పార్ట్ టైం జాబ్ లు, లోన్ యాప్ లు, బ్యాంక్ ఖాతా, సెల్ ఫోన్ సిమ్ కెవైసీ, ఆన్ లైన్ గేమ్స్, మీకు లేదా మీ పిల్లలకు డ్రగ్స్ పార్శిల్ వచ్చిందని, బ్యాంక్ ఖాతాలో అధిక మొత్తంలో డబ్బు జమ అయిందని డిజిటల్ అరెస్ట్ చేస్తామని ఆన్ లైన్ లో నకిలీ పోలీసు అధికారుల యూనిఫాంతో వాట్సాప్ డీపీ పెట్టుకుని, కోర్టు సీన్స్ క్రియేట్ చేసి వీడియో కాల్స్ చేసి డబ్బు డిమాండ్ చేసి బెదిరింపులకు పాల్పడతారని, ఏ పోలీసు శాఖ అయినా ఆన్ లైన్ విచారణ, అరెస్ట్ లు చేయదని తెలుసుకోవాలని, పెట్టుబడి పెడితే అధిక వడ్డీ ఆశచూపడటంతో ఉన్నత విద్యా, ఉద్యోగవంతులు సైతం వీళ్ల ఉచ్చులో పడి మోసపోయారని బీసీఏ విభాగాధిపతి డాక్టర్ కె.భగవాన్ అవగాహన కల్పించారు. ఎటువంటి సైబర్ నేరాలకు గురైనా భయపడకుండా 1930 ప్రభుత్వ కాల్ సెంటర్ కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ డి.ఉషారాణి తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న వాలంటీర్లను, ఎన్ఎస్ఎస్ ఫీల్డ్ కోఆర్డినేటర్ పి.సురేష్ ని యూనివర్శిటీ వీసీ జి.పార్థసారథి వర్మ, ప్రో వీసీలు డాక్టర్ ఏవీఎస్.ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్రామ్, డాక్టర్ కె.రాజశేఖరరావు, స్టూడెంట్ అఫైర్స్ డీన్ లు డాక్టర్ కెఆర్ఎస్.ప్రసాద్, డాక్టర్ హబీబుల్లాఖాన్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ పి.శ్రీకాంత్ రెడ్డి తదితరులు అభినందించారు.ం

## గంధం చెట్లను ఎత్తుకెళ్లిన గుర్తు తెలియని...

**అక్షర విజేత రాయదుర్గం:**
పట్టణంలో జడ్జి బంగ్లా కాంపౌండ్ లో విలువైన గంధం చెట్లను గుర్తు తెలియని వ్యక్తులు నరికి ఎత్తుకెళ్లిపోయారు. సోమవారం అర్ధరాత్రి భారీ వర్షం రావడంతో ఆ సమయంలో మిషన్ తో 20సంవత్సరాల వయసున్న చెట్లను కట్ చేసి తీసుకెళ్లిపోయారు. మంగళవారం జడ్జి బంగ్లా సిబ్బంది గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఎస్ఐ వలి ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు



## స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు పటిమ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖింపబడతాయి

**అక్షర విజేత, గోపాలపురం**

ద్వారకతిరుమల:ఆదిశగా పయనించిన భారత జాతీయ స్వాతంత్ర్య సమరయోధులు స్వర్గీయ ద్వారబందాల చంద్రయ్య గారి పోరాట చరిత్ర పుస్తకాన్ని మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు కొటికలపూడి గోవిందరావు జనసేన పార్టీ గోపాలపురం ఇన్చార్జి దొడ్డిగర్ల సువర్ణరాజు తదితరులకు జాతీయ ద్వార బంధాల చంద్రయ్య యువజన సంఘం వారు ఆయన జీవిత చరిత్ర పుస్తకాన్ని అందించారు కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు అనిశెట్టి మధు, డాక్టర్ దొడ్డిగర్ల ఆనంద్ ప్రసాద్, ద్వారకాతిరుమల మండల జనసేన పార్టీ అధ్యక్షులు దాకారపు నరసింహమూర్తి ఉపాధ్యక్షులు చిలుకూరి ఫణి పోతుల కనకరాజు బళ్ల రాము జుట్టిగ శ్రీనివాస్ పవన్ శేఖర్ యువజన సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



## జొన్నాడ చోరీ కేసులో ఇద్దరు నిందితులు అరెస్టు..

**22 అక్టోబర్ 2024 అక్షర విజేత ఆలమూరు**

ఆలమూరు మండలం జొన్నాడ గ్రామంలో చిటికిన సోమరాజు ఇంటిలో ఈనెల 16వ తేదీ అర్ధరాత్రి జరిగిన చోరీ కేసులో అంతర్ జిల్లాకు చెందిన ఇద్దరు నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుండి మెత్తం 312 గ్రాములు బంగారానికి గాను 121 గ్రాముల బంగారపు వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు రావులపాలెం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్ తెలిపారు.ఈ మేరకు మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ విద్యాసాగర్ స్థానిక ఎస్సై అశోక్ తో కలసి నిందితుల అరెస్టుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఏలూరు రేంజ్ ఐజి అశోక్ కుమార్ ఆదేశాలతో,జిల్లా ఎస్పీ కృష్ణారావు పర్యవేక్షణలో కొత్తపేట ఎస్డిపిఓ గోవిందరావు ఆధ్వర్యంలో సిఐ విద్యాసాగర్ కు రాబడిన సమాచారం మేరకు జొన్నాడ గ్రామంలో చిటికెన సోమరాజు అనే వ్యక్తి తన భార్య సీతకు అనారోగ్య కారణంతో గత కొంతకాలంగా తమ ఇంటికి తాళం వేసి హైదరాబాద్ కి వెళ్లడంతో వారి ఇంట్లో ఈనెల 16వ తేదీన జరిగిన చోరీకి సంబంధించి సోమరాజు అల్లుడు జానా మారుతి శివరాం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టామన్నారు.సిసి టివి ఫుటేజీ ఆధారంగా భీమవరం వన్ టౌన్ పరిధిలోని పందిరి వెంకటనారాయణ(32) అలాగే నెల్లూరు జిల్లాకు చెందిన షేక్ అహ్మద్ భాష (42) అనే వ్యక్తులను గుర్తించి అరెస్టు చేశామన్నారు. ఈ నిందితులపై గతంలో సుమారు 60 కేసులు పైన వివిధ పోలీస్ స్టేషన్లలో నమోదు



చేయడం జరిగిందన్నారు. జైలులో పరిచయంతో వీరిద్దరూ ఈ దొంగతనానికి వడికట్టారన్నారు. ఐదు రోజుల్లోనే కేసును ఛేదించి నిందితుల దగ్గర ఉన్న నగదును స్వాధీనం చేసుకుని సీజ్ చేసామన్నారు. అలాగే ఆలమూరు మెజిస్ట్రేట్ వారి ఆదేశాలతో ముద్దాయిలను రిమాండ్ కు తరలించామన్నారు. మిగిలిన బంగారపు వస్తువులను నెల్లూరు జిల్లా నుండి రికవరీ చేయవలసి ఉందన్నారు. అదేవిధంగా స్థానిక ప్రజలు వ్యక్తిగత జాగ్రత్తలు వహిస్తూ ఎవరి ఇంటికి వారు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఈ కేసును ఛేదించడంలో అత్యంత ప్రతిభ కనబరిచిన సిఐ విద్యాసాగర్ ను, స్థానిక ఎస్ఐ అశోక్ తో పాటు పోలీస్ సిబ్బందిని ఉన్నత స్థాయి అధికారులు అభినందించారని,నియోజకవర్గం వ్యాప్తంగా టీమును ఏర్పాటు చేసి దొంగతనాలపై ప్రత్యేక నిఘా పెట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ స్పష్టం చేశారు.బి

## నీటి వినియోగదారుల సంఘాలకు ఎన్నికలకు సంబంధించి 40 రోజుల కార్యాచరణ ప్రణాళిక...

## ఎన్నికలకు షెడ్యూల్ విడుదల...అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ మహేష్...

**అక్షరవిజేత,అమలాపురం:**

అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 83 నీటి వినియోగదారుల సంఘాలకు ఎన్నికలకు సంబంధించి 40 రోజుల కార్యాచరణ ప్రణాళిక ప్రకారం షెడ్యూల్ విడుదల అయిందని జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 82 మేజరు, ఒక మైనర్ నీటి వినియోగదారుల సంఘాలు ఉన్నాయన్నారు. జిల్లా వ్యాప్తంగా 14 డిస్ట్రిబ్యూటరీ సంఘాలు ఉండగా వీటిలో సెంట్రల్ డెల్టాకు సంబంధించి తొమ్మిది డిస్ట్రిబ్యూటరీ సంఘాలు, 56 నీటి వినియోగదారుల సంఘాల పరిధిలో ఉన్నాయన్నారు. అదే విధంగా తూర్పు డెల్టాకు సంబంధించి ఐదు డిస్ట్రిబ్యూటరీ సంఘాలు 27 నీటి వినియోగదారుల సంఘాల పరిధిలో ఉన్నాయన్నారు. సెంట్రల్ డెల్టాలో ఉన్న తొమ్మిది డిస్ట్రిబ్యూటరీ సంఘాలకు సంబంధించి ప్రాజెక్ట్ కమిటీకి ఎన్నికలు జిల్లాలోనే జరుగుతాయని, తూర్పు డెల్టాకు సంబంధించి ప్రాజెక్ట్ కమిటీకి ఎన్నికలు కాకినాడ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తారన్నారు. కోనసీమ జిల్లా లోని 83 నీటి వినియోగదారుల సంఘాల ఎన్ని కలకు సంబంధించి నోటిఫికేషన్ ఈనెల 21వ తేదీన విడుదల చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. సదరు ఎన్నికలకు సంబంధించిన షెడ్యూల్ ను విజయవాడ కమాండ్ ఏరియా డెవలప్మెంట్ ఆథారిటీ కమిషనర్ జారీచేసారని తెలిపారు. ఆ మేరకు ఎన్నికలకు అనుగుణంగా అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పూర్తి షెడ్యూల్ జారీ చేసామని చెప్పారు. ఈ ఎన్నికల ప్రక్రియకు సంబంధించి ఓటరు జాబితా సిద్ధం చేయడానికి ప్రతి మండలానికి నీటి వినియోగ దారుల సంఘం పరిధిలో సంబంధిత తహశీల్దార్, డిటిలను ఆథరైజ్ అధికారిగా, ఆయకట్టు వివరాలు సరిచూసేందుకు సంబంధిత నీటి పారుదల



శాఖ తరపున సహాయ కార్యనిర్వహక ఇంజనీర్లను నియమించడం జరిగిందని అన్నారు. ప్రాదేశిక నియోజకవర్గాల యొక్క ప్రచురణకు ఈనెల 31వ తేదీ, ప్రాదేశిక నియోజకవర్గాల అభ్యంతరాలు స్వీకరణకు నవంబర్ 1వ తేదీ నుంచి 2వ తేదీ వరకు నిర్ణయించారన్నారు. ప్రాదేశిక నియోజకవర్గాల అభ్యంతరాలపై నిర్ణయం నవంబర్ 3వ తేదీ నిర్ధారించారన్నారు. ప్రాదేశిక నియోజకవర్గాలు యొక్క తుది ప్రచురణ నవంబర్ 3వ తేదీనజరుగుతుందన్నారు.భూ యాజమానుల ఓటరు జాబితా తయారీకి నవంబర్ 6వ తేదీ నుంచి 10వ తేదీ వరకు కేటాయించారన్నారు. భూయాజమాన్య ఓటరు జాబితాలపై అభ్యంతరాల స్వీకరణకు 11,12వ తేదీలు నిర్దేశించారన్నారు భూయాజమానుల ఓటరు జాబితాల అభ్యంతరాలపై నిర్ణయానికి 13వ తేదీ నిర్ధారించారన్నారు. భూయాజమానులు తుది ఓటరు జాబితా ప్రకటన అదే రోజున ప్రాదేశిక నియోజకవర్గాలు, నీటి యాజమాన్య సంఘాలు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ, ప్రాజెక్టు కమిటీల ఎన్నికల ప్రకటన 20వ తేదీన ప్రాదేశిక నియోజకవర్గాలకు జరుగుతుందన్నారు. నీటి వినియోగదారుల సంఘాల పోలింగ్ నవంబర్ 21 నుంచి 23 వరకు, డిస్టిబ్యూటరీ కమిటీ పోలింగ్ 24 నుంచి 26 వరకు,ప్రాజెక్టు కమిటీల పోలింగ్ 27వ తేదీ నుంచి 20 వరకు నిర్దేశించారన్నారు.

## విద్యుత్ షాక్ కు గురై వ్యక్తి మృతి...



**అక్షర విజేత రాయదుర్గం**

:గుమ్మఘట్ట మండలంలోని కోనాపురం గ్రామానికి చెందిన మారెన్న విద్యుత్ షాక్ కు గురై మృతి చెందాడు. వర్షాల కారణంగా మారెన్న ఇంటి వద్ద మంగళవారం విద్యుత్ సంబంధించి వైరు పడిపోయింది దానిని సరి చేసేందుకు మారెన్న ప్రయత్నించాడు. ఆ సమయంలో విద్యుత్ షాక్ కు గురయ్యారు. రాయదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి అతని కుటుంబ సభ్యులు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందాడు. పోలీసులు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు.

## నల్లజర్ల మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు



**అక్షర విజేత, గోపాలపురం**

నల్లజర్ల మండలం జగన్నాధపురం లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసి న ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజం అనంతరం జగన్నాధపురం గ్రామంలో వరదల సమయంలో వరద ఊరిమీదకి వచ్చినప్పుడు ప్రజలు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకుని వరద ఊరు మీదకు రాకుండా వరద నీరు రాకుండా తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చిన గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్ రాజు.

## రాజకీయ జీవితం లేకుండ చెయ్యాలి అనే కుట్ర థో కుమారుడిని హత్యకేసులో ఇరికించారు ...చివరికి న్యాయమే గెలుస్తుంది - మాజీ మంత్రి పినిపే విశ్వరూప్...

**అక్షరవిజేత,రావులపాలెం:**

రాజకీయ కక్షతోనే తన కుమారుడు శ్రీకాంత్ ను హత్యకేసులో ఇరికించారని మాజీ మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షుడు పినిపే విశ్వరూప్ ఆరోపిం చారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం వైసీపీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రెండున్నర సంవత్సరాల క్రితం జరిగిన దుర్గాప్రసాద్ అనే యువకుడి హత్యకు సంబంధించి నమోదైన ఎఫ్.ఐ.ఆర్ లో నిందితుడిగా కానీ, అనుమాని తుడిగా గాని లేని తన కుమారుడు శ్రీకాంత్ పేరును ఇప్పుడు కేసులో ఇరికించి తనను ఇబ్బందులు పెట్టాలని స్థానిక మంత్రి, నాయకులు ప్రయత్నిస్తు న్నారన్నారు. పళని సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దర్శనం కోసం వెళ్లిన తన కుమారుడు శ్రీకాంత్ ను మధురైలో సోమవారం మధ్యాహ్నం అరెస్టు చేసినట్టు తనకు తెలిసిందన్నారు. కేవలం రాజకీయ కక్షతోనే ఒక ఫ్యాబ్రికేటెడ్ కేసులో తన కుమారుడిని ఇరికించారని, ఇది చాలా దుర్మార్గం అని విశ్వరూప్ అన్నారు. నిందితుడిగా ఉన్న ధర్మేష్ అనే వ్యక్తిని పావుగా వాడుకుని తన కుమారుడి ప్రమేయం ఉన్నట్లు ఫ్యాబ్రికేట్ చేసారన్నారు. న్యాయ వ్యవస్థపై తమకు నమ్మకం ఉందని, అంతిమంగా న్యాయమే గెలుస్తుందని, తన కుమారుడు నిర్దోషిగా బయటకు వస్తాడని ధీమా వ్యక్తం చేశారు. కోనసీమ అల్లర్లలో అరెస్టుల వెనుక తన ప్రమేయం లేదని స్పష్టం చేశారు. తాను, తన కుటుంబ సభ్యులు ఈ కేసుల విషయంలో ఎక్కడా కలగజేసుకోలేదన్నారు. తన ఇంటిని తగులబెట్టిన మూడవరోజునే తాను మీడియాతో మాట్లాడుతూ అసలు నిందితులు పరారీలో ఉన్నారని తానే చెప్పానని గుర్తు చేశారు. పై అధికారుల ఒత్తిడితో వీడియోల్లో కనిపించిన వ్యక్తులను అరెస్టు చేయడం కరెక్ట్ కాదని తాను పోలీసులకు చెప్పానని అన్నారు. తదనంతరం ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుని కేసులు ఉపసంహరణ చేసినా తాను వ్యతిరేకించలేదన్నారు. హతుడి భార్యకు రెండెకరాల పొలం ఇస్తానని.. కేసు విత్ డ్రా చేసుకోవాలని తాను గతంలో చెప్పినట్టు మంత్రి సుభాష్ తనపై చేస్తున్న ఆరోపణలు అవాస్తవం అని స్పష్టం చేశారు. అయినవిల్లి విఘ్నేశ్వర స్వామి సాక్షిగా చెబుతున్నానని ఆమెతో తాను మాట్లాడలేదని అన్నారు. ఈ కేసు విచారణ వేగవంతం. చేయాలని చెప్పానని గుర్తు చేశారు. మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ లోకేష్ రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుందనడా నికి విశ్వరూప్ కుమారుడు శ్రీకాంత్ అరెస్టు ప్రత్యక్ష ఉదా హరణ అన్నారు. ప్రశ్నించే నాయకులను కేసులు పెట్టి, బ్లాక్ మెయిల్ చేసి అణగదొ క్కాలని ఈ ప్రభుత్వం చూస్తోందని ధ్వజమెత్తారు. విజయవాడ వరదల్లో రూ.368 కోట్లు భోజనం. ఖర్చుల కింద రాసుకుని ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్న విషయం, కొవ్వొ త్తులు, వాటర్ బాటిళ్లకు రూ.23 కోట్లు టీడీపీ నాయకులు బొక్కేసిన విషయం ప్రజల్లోకి వెళ్తున్న సమయంలో చంద్రబాబు ప్రజల దృష్టిని మరల్చడానికి ఇలా డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. మధురైలో దైవ దర్శనానికి వెళ్ళిన శ్రీకాంత్ ను పోలీసులు అరెస్టు చేసి ఇరవై నాలుగు గంటలు దాటినా ఇంతవరకు ఎక్కడ ఉన్నది. తెలియకుండా గోప్యంగా ఉంచడం కిడ్నాప్ చేసారేమో అనే అనుమానం కలిగిస్తోందని అన్నారు. ఈ సమావేశంలో వైసీపీ నాయకులు పాల్గొన్నారు

